కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 8, ఆగస్టు 2025 | 16 పేజీలు



# యూరియా విక్రయల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు




2వ పేజీలో...

జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్

సహకార సంఘాల యూరియా విక్రయాలపై సమీక్ష సమావేశం



# వరలక్ష్మి

## వరాలనిచ్చే మహాలక్ష్మి

## నేడు వరలక్ష్మీ వ్రతం

- ఉత్తమ ఇల్లాలుగా పేరు గడించిన చారుమతి దేవి
- వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన పార్వతి దేవి
- వరలక్ష్మి పూజ శ్రేష్టమని పేర్కొన్న శాస్త్ర వచనం
- నిత్య సుమంగళిగా ఉండేలా పుణ్యస్త్రీలు ఆచరించే వ్రతం

2 లో..

శ్రావణమాసం ఎంతో విశిష్టమైనది. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం ప్రత్యేక రోజులుగా పరిగణిస్తారు. మహిళలు ఎక్కువగా శ్రావణ మాసానికి ప్రాధాన్యత ఇచ్చి పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ దేవతని ప్రత్యేకంగా పూజిస్తారు. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. నేడు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకునేందుకు మహిళలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మంచి జరగాలని కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వరలక్ష్మీ దేవతను ప్రార్థిస్తారు. ప్రత్యేక పూజలు చేపడుతారు. శ్రావణ మాసంలో శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటారు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

## బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2వ పేజీలో...





2వ పేజీలో...

## పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఉండాలి




# కాంట్రాక్టర్లదే హవా

## ఏదైనా కొనేస్తారు..

## మాయం చేస్తారు..

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో కాంట్రాక్టర్ల హవా కొనసాగుతుంది.. వారు చెప్పిందే శాసనం.. చేసేదే వేదము అన్నటుగా కాంట్రాక్టర్ల వ్యవహార శైలి కొనసాగుతుండటం విశేషం.. ప్రతి పనికి ఒక రేట్ నిర్ణయించుకొని కొనేస్తారు..లేదంటే ఫైల్స్,ఎంబి రికార్డ్స్ మాయం చేసేస్తారు...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నవారికి అధికారులు కొమ్ము కాస్తుండటం కరీంనగర్ జిల్లా అధికారులకే దక్కిందనే విమర్శలు లేకపోలేదు..

10వ పేజీలో...



# వరాలనిచ్చే మహాలక్ష్మి వరలక్ష్మి

### ఉత్తమ ఇల్లాలుగా పేరు గడించిన చారుమతి దేవి

### వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన పార్వతి దేవి

### వరలక్ష్మి పూజ శ్రేష్టమని పేర్కొన్న శాస్త్ర వచనం

### నిత్య సుమంగళిగా ఉండేలా పుణ్యస్త్రీలు ఆచరించే వ్రతం

### నేడు వరలక్ష్మీ వ్రతం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :**

శ్రావణమాసం ఎంతో విశిష్టమైనది. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం ప్రత్యేక రోజులుగా పరిగణిస్తారు. మహిళలు ఎక్కువగా శ్రావణ మాసానికి ప్రాధాన్యత ఇచ్చి పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ దేవతని ప్రత్యేకంగా పూజిస్తారు. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. నేడు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకునేందుకు మహిళలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మంచి జరగాలని కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వరలక్ష్మీ దేవతను ప్రార్థిస్తారు. ప్రత్యేక పూజలు చేపడుతారు. శ్రావణ మాసంలో శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటారు. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండుగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవతను కొలుస్తారు. ఈ పూజలు ఎక్కువగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కువగా చేస్తారు. నేడు వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులంతా ఈ పూజలో పాల్గొంటారు. మంచి భర్త రావాలని కూడా యువతులు వరలక్ష్మీ దేవతను ప్రార్థిస్తారు. దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయినటువంటి సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. నేడు ఐచ్చిక సెలవు ఇస్తారు. దీంతో మహిళలంతా గృహాల్లో వరలక్ష్మీ దేవతను ప్రార్థిస్తారు. భక్తితో పూజించిన వారికి కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మీ వరలక్ష్మీ. స్కంద పురాణంలో పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతి దేవికి వివరించాడు. లోకంలో ఉన్న మహిళలంతా సకల ఐశ్వర్యాలను పుత్రపౌత్రాధులను పొందేందుకు ఏదైనా ఒక వ్రతాన్ని సూచించమని పార్వతి దేవి ఆదిదేవుని కోరుతుంది. ఈ నేపథ్యంలో శంకరుడు గిరిజకు వరలక్ష్మీ వ్రత మహత్యాన్ని వివరించినట్లు స్కాంద పురాణంలో ఈ క్రమంలోనే శివుడు ఆమెకు చారుమతి దేవి వృత్తాంతాన్ని తెలియజేశాడు. భర్త పట్ల ఆధర అభిమానాలను అత్తమామల పట్ల గౌరవాన్ని మర్యాదలను కలిగి చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతలను నిర్వహించింది. మహాలక్ష్మీ దేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా పూజించింది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున తనను ఆరాధిస్తే కోరిన



వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన చారుమతి సిరిసంపదలని అందుకుందని ఈశ్వరుడు గౌరీ కి విషాదపరిచాడని పురాణ కథనం. ఈ నేపథ్యంలో పార్వతి దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి వరలక్ష్మీ కృపకు పాత్రురాలైనట్లు చెబుతుంటారు. వరలక్ష్మీ వ్రతం జరుపుకునేందుకు ఒక ప్రత్యేకత ఉంది. అష్టలక్ష్మీలలో వరలక్ష్మీ దేవికి ఒక ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్రవచనం. శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని చెప్తారు. సర్వమంగళ సంప్రాప్తి ,సకలబీష్టాల కోసం, నిత్య సుమంగళీగా వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. క్షణ భారత దేశంలో వరలక్ష్మీ వ్రతాన్ని పలు సాంప్రదాయాల్లో ఆచరిస్తారు. కాగా వరలక్ష్మీ వ్రత నిర్వహణకు పూజా సామాగ్రిని వినియోగిస్తారు. పసుపు, కుంకుమ, తమలపాకులు, వక్కలు, అరటి పండ్లు, ఊదుబత్తీలు, హారతి కర్పూరం, కలశం, కొబ్బరికాయ, నూనె, ఆవు నెయ్యి, పంచామృతాలు, అమ్మవారికి అలంకరణ సామాగ్రి, వడపప్పు, పానకము, గంధము, తెల్లని దారము, బియ్యపు పిండి, బెల్లము, నానబెట్టిన సెనగలు తదితర సామాగ్రిని వరలక్ష్మీ వ్రత సందర్భంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా ముందుగా పసుపుతో గణపతిని చేసి పూజిస్తారు. కలశం లోకి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి షో డా శోపచార పూజ, ఆధాంగపూజ చేస్తారు. ఆ తర్వాత అష్టోత్తర శతనామ పూజతో నామాలను చదివి ధూప దీప నైవేద్యాలను తాంబూలాలను సమర్పించి కర్పూర నీరాజనం మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి తోరగ్రంధి పూజ చేసి తో రబందన మంత్రం పట్టిస్తూ నవమంత్రాన్ని కుడి చేతికి కట్టుకుంటారు. పిండి వంటలు పండ్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ తర్వాత వాయన దాన మంత్రం పట్టిస్తూ ఒక ముత్తయిదువకు వస్త్రాలు, తాంబూలం సమర్పిస్తారు. అదేవిధంగా 9 దారపు పోగులతో 9 ముడులు వేసి మధ్య పంచ పుష్పాలను కట్టి తోరగ్రంధి పూజ చేస్తారు. చివరకు వరలక్ష్మీ వ్రత కథను కథ ప్రాధాన్యతను తెలుసుకుంటారు.నేడు వరలక్ష్మీ పూజ నిర్వహణ గాను ఇళ్ళను శుభ్రంగా కడిగి గుమ్మాలకు మామిడాకులను అలంకరించి ఎంతో నిష్టతో వ్రత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మహిళలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వము ఐచ్చిక సెలవు ప్రకటించింది.




# యూరియా విక్రయల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్

### సహకార సంఘాల యూరియా విక్రయాల పై సమీక్ష సమావేశం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** యూరియా విక్రయాలలో అవకతవకలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యం లో యూరియా విక్రయాల పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా సహకార అధికారి సి హెచ్. మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ సంయుక్తం గా నిర్వహించిన ఈ సమావేశం లో జిల్లాలోని సహకార సంఘాల లో యూరియా నిల్వాలు, విక్రయాలను సంఘాల కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో యూరియా నిల్వల ను ప్రదర్శించాలని, యూరియా ను గరిష్ట చిల్లర ధరకు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. రైతుల పంట విస్తీర్ణం ఆధారం గా యూరియా ను విక్రయించాలన్నారు. యూరియా విక్రయాల్లో అవకవతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ యూరియా విక్రయాల విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. సమావేశం లో ఇఫ్కో జిల్లా మేనేజర్ శ్రీధర్. సహకార శాఖ ఆడిట్ అధికారి ఏం. సత్య నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్‌ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ, మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. లిబాల సదనంలోనిలి పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రంను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఉండాలి

### ప్రతి విద్యార్థి ఉన్నత మార్కులు సాధించాలి

### పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి : రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రతి పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు మోలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని రాష్ట్ర పరిశీల కులు దుర్గ ప్రసాద్ పేర్కొన్నా రు."రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద విద్యాశాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహణ "". రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ పాఠశాలల్లో అమలు చేస్తున్న వివిధ అంశాల ను తనిఖీ చేసే క్రమంలో జిల్లా కేంద్రంలోని జిహెచ్ఎస్ ఓల్డ్ పాఠశాలను ,పక్కనే ఉన్న భవిత సెంటర్ను పరిశీలించి విద్యార్థులతో కాసేపు పలు ప్రశ్నలు వేసి చర్చించారు. తర్వాత మేడిపల్లి మండలం తొందరరావుపేట పాఠశాల,కేజీబీవీ మేడిపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థుల ద్వారా విద్య అంశాలను తెలుసుకు న్నారు. టీ జి ఎం ఎస్ గొల్లపల్లి పాఠశాలను, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి ఎండిఎం అమలు తీరును ,పరిశుభ్రత అంశాలను గూర్చి పాఠశాల నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కలెక్టర్ కాంప్లెక్స్ హాలులో జరిగినటువంటి సమీక్ష సమావేశంలో అన్ని మండలాల విద్యాధి.కారులు మరియు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు .రాష్ట్ర పరిశీలకులు వివిధ అంశాలపై సమీక్షి స్తూ విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా , యుడైస్లో అందరు విద్యార్థులు నమోదు అయ్యేలా, ఆధార్ వెలి డేషన్ను ,స్టూడెంట్ ప్రొఫైల్ ను, పాఠశాల మోలిక వసతులు త్రాగునీరు, సౌచాలయాలు, విద్యుత్ సౌకర్యము పాఠశాల సముదాయ సమావేశాల నిర్వహణ ,ఎఫ్ఎల్ ఎన్,ఎల్ఐపి నిర్వహణ ,అమలుతీరును, ఎంఈఓ ల, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల సందర్శన వివరాలు ఆప్లో నమోదు ,పరి శుభ్రత, మధ్యాహ్న భోజనము, ఇన్స్పైర్ అవార్డుల నామినేషన్లు, వనమ హోత్సవం నిర్వహణ, ఏఎక్స్ఎల్ ల్యాబ్ల నిర్వహణ కార్యక్రమం అమలు మరియు రాబోయే ఎస్ఎ1 పరీక్షల నిర్వహణ అంశాల గూర్చి అధికా రులచే సమీక్ష నిర్వహించి ప్రతి అంశములో క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని , విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి భవిష్యత్తును తీర్చి దిద్దే లా చూడాలని సూచించారు . ఇట్టి కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కే రాము గారు మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ద్వారా ఉద్యోగాల కల్పన.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

టాస్క్ సెంటర్‌లో వివిధ కోర్సులు చేసిన అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ఉద్యోగాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 గురు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో అధికార పార్టీ నాయకుల దాడి

**-న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి బాధితుల నిరసన**

**-సి.ఐ జోక్యంతో విరమణ,న్యాయం చేస్తామని హామీ**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

పాత కక్ష యల నేపథ్యం లో ఇంటిపైకి కత్తులతో వచ్చి దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయాలంటూ బాధితుల బంధువులు పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.బాధితుని భార్య అంజవ్వ, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో నివసించే వడ్డెర కాలనీకి చెందిన దండ్ల శ్రీనివాస్ బర్త్ డే సందర్భంగా ఇంటి ముందు స్నేహితులతో కలిసి సంబరాలు నిర్వహించుకుంటున్నాడు ఇంటి దగ్గరలో గల కాలనీకి చెందిన విజయ్ అతని స్నేహితులు శ్రీనివాస్ పై కత్తులతో దాడి చేసి తీవ్రంగా కొట్టారని శ్రీనువాస్ భార్య అంజవ్వ ఆరోపించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు రోజులైనా నిందితులపై చర్యలు తీసుకోకపోవడంతో గురువారం మధ్యాహ్నం బాధితుల బంధువులు పోలీస్ స్టేషన్ కు వచ్చి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి వారితో మాట్లాడి నిరసనను విరమింప చేశారు. తన భర్తకు,తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ప్రస్తుతం తీవ్ర గాయాలతో జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని బ్లడ్ క్లాట్ అయ్యిందని శ్రీనివాస్ భార్య తెలిపింది. నిందితులు అధికార పార్టీకి చెందినవారు కావడంతో నాయకుల అండదండలతోనే దాడులు చేస్తున్నారని ఆరోపించారు.గతంలో రెండు మూడు సార్లు దాడి చేశారని అట్టి



విషయాలను చిన్న చిన్న విషయాలుగా వదిలేశామని తిరిగి రెండు రోజుల క్రితం బర్త్ డే సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా మళ్ళీ తన తమ్ముడైన శ్రీనివాస్ పై కత్తులతో దాడి చేసి చంపుతామని బెదిరించారని బాధితుడి అన్న ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాయకుడు కేసు కాంప్రమైజ్ కావాలని ఒత్తిడి చేస్తున్నాడని అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే నిందితులపై చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. నిందితులను వెంటనే తీసుకువచ్చి అరెస్ట్ చేయాలని బాధితులు ఆరోపిస్తూ రెండవసారి రోడ్డుపై బైఠాయించడంతో ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి గొల్లపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని బాధితులతో మాట్లాడి నిరసనను విరమింప చేశారు. ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

---

# కోరుట్ల పట్టణాన్ని గంజాయి నిర్మూలన పట్టణంగా తీర్చిదిద్దుతాం

**-6గురు గంజాయి విక్రేతల అరెస్ట్**

**-అరకిలో గంజాయి, ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణాన్ని గంజాయి నిర్మూలన పట్టణంగా తీర్చిదిద్దుతామని కోరుట్ల సిఐ సురేష్ బాబు అన్నారు. కోరుట్ల పోలీస్ స్టేషన్లోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ వెనుక ఆరుగురు వ్యక్తులు, గంజాయి తాగుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు కోరుట్ల ఎస్ఐ ఏం. చిరంజీవి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ఆకస్మిక దాడి చేసి అట్టి ఆరుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 15 విలువగల అరకిలో గంజాయి, మూడు బైకులు, 5 సెల్ ఫోన్ లు సీజ్ చేశామన్నారు. కోరుట్లకు చెందిన ఎండీ. అమీర్ ఖాన్, ఎండీ. ముష్, ఎండీ. సోహెల్, జగిత్యాలకు చెందిన అబ్బు హురేరా, షేక్ మజీద్, ఎండీ. ఉమర్ అనే ఆరుగురు వ్యక్తులు, కోరుట్ల నుండి మూడు మోటార్ సైకిల్ మీద బయలుదేరి నిర్మల్ లోని ఒక వ్యక్తి వద్ద సుమారు 15 వేల విలువగల అరకిలో గంజాయి అమ్మడానికి కొనుక్కొని వచ్చి , వారు అక్కడ గంజాయి తాగుతూ, ఎవరైనా వస్తే అమ్ముదామని నిరీక్షి స్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఆరుగురిని పట్టుకొగా, గంజాయి సరఫరా చేసిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ ఆరుగురు వ్యక్తులను కోర్టులో హాజరపరిచి, రిమాండ్కు తరలించినట్లు వివరించారు. అనంతరం సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణాన్ని గంజాయి రహిత పట్టణముగా మార్చాలని ఉద్దేశంతో కోరుట్లలో గంజాయిని నిర్మూలించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ గాంజా అమ్మేవారిని, సరఫరా చేసే వారిని మరియు తాగే వారిని, గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి పనిచేస్తున్నామన్నారు. ఈ ఆరుగురు వ్యక్తులను పెట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై లు ఎం .చిరంజీవి,రామచంద్రం, కానిస్టేబుల్స్ రాజేశ్వర్రావు, పురుషోత్తం, గట్టు శ్రీనివాస్ లను అభినందించారు.

---

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ సోమన్ పల్లి గ్రామానికి చెందిన నంద తిరుపతి అప్పుల బాధ తన తండ్రి ఆరోగ్యం బాగా లేకపోవడంతో మనస్థాపం చెంది బుధవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో దీనతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుడి భార్య నంద సుజాత ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వ్యక్తిపై కేసు నమోదు

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో రేచపల్లి గ్రామానికి చెందిన దువాక రాములు పై పొలం లో గడ్డి మందు చల్లి నాశనం చేసినందుకు, కులం పేరు తో దూశించడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గీత తెలిపారులచ్చు నాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్యా జలపతి అనునతను రేచపల్లి గ్రామానికి చెందిన దువాక రాములు , అను అతని వద్ద 2005 సంవత్సరంలో 80 వేల రూపాయలకు 35 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయగా, డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసి ఆ భూమిలోనే అక్రమంగా ప్రవేశించి జలపతి వేసుకున్న పొలంలో గడ్డి మందు చల్లి నాశనం చేసి కులం పేరుతో తిట్టినందుకు జలపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాములు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై గీత తెలిపినారు

---

**బొమ్మనపల్లిలో**

# చైన్ స్నాచింగ్ కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లో జరిగిన చైన్ స్నాచింగ్ వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో, హుస్నాబాద్ నుండి సైదాపూర్ వైపు జూపిటర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కొండూరు ధనలక్ష్మి తన భర్త ప్రకాశ్ తో కలిసి బొమ్మనపల్లి గ్రామం సమీపంలోని విస్డమ్ హై స్కూల్ సమీపంనకు చేరుకున్న సమయంలో, ఎరుపు రంగు గ్లామర్ మోటార్ సైకిల్పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి, ఆమె మెడలో ఉన్న సుమారు 3 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడని తెలిపారు.

ఈ సమాచారం అందుకున్న వెంటనే చిగురుమామిడి పోలీసు స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. స్థానిక ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తూ, సంఘటనకు సంబంధించి ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే దొంగను పట్టుకుంటామని ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. ఇటీవల బొమ్మనపల్లి గ్రామం లో ఒకే రోజు మూడు ఇండ్లలో జరిగిన దొంగతనం లో దొంగలను పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే.

---

## నేరాలు-దారుణాలు

# హత్య కేసు లో నిందితునికి జీవిత ఖైదుతో పాటు 10000 రూపాయల జరిమానా

**-కీలక తీర్పును వెలువరించిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ నారాయణ**

**-నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు**

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారక రామారావు నగర్ కు చెందిన జగన్నాథం సమ్మయ్య బల్లని సారయ్య కొందరితో కలిసి తాటిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతూ తరచుగా జగన్నాథ సమ్మయ్య పేకాటలో డబ్బులు గెలవడంతో ఎలాగైనా పేకాటలో జగన్నాథ సమ్మయ్య దగ్గర డబ్బులు గెలవాలని సారయ్య అతని మైనర్ మేనల్లుడితో కలిసి 2021 ఆగస్టు 28 తేదీనమధ్యాహ్నం 2 గంటల సమయంలో సారయ్య అతని బండి మీద సమ్మయ్యను ఎక్కించుకొని టి ఆర్ నగర్ నుండి కోరుట్ల కి వెళ్లి పేకాట ఆడడం జరిగింది అక్కడ కూడా ప్రతిసారి సమ్మయ్య గెలవడంతో అతనిపై కక్ష పెంచుకొని అతనిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పథకం ప్రకారం మరొక చోట పేకాట ఆడదామని సమ్మయ్యను బండి మీద ఎక్కించుకొని తాటిపల్లి గ్రామ శివారులో గల పెద్దయ్య చెరువు కట్ట వద్ద కు వచ్చాక అనుకున్న పథకం ప్రకారం అక్కడ ఉన్న ఒక బండ రాయితో సమ్మయ్య తలపై కొట్టారు సమ్మయ్య చనిపోయాడని నిర్ణయించుకున్నాక అతని జేబులో ఉన్న 5000 రూపాయలు తీసుకొని అతని చెరువులో తోసివేశారు మృతుని తమ్ముడు తన అన్న కనబడడం లేదని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన అప్పటి ఎస్.ఐ చిరంజీవి ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ దర్యాప్తు చేసి సమ్మయ్యను చంపింది బల్మూరి సారయ్య అతని మేనల్లుడు (మైనర్ బాలుడు) అని గుర్తించి వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు సాక్ష్యలను వివరించిన న్యాయమూర్తి అదనపు సెషన్స్ జడ్జి నారాయణ నిందితుడు బల్మూరి సారయ్య పై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు 10000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు ఈ కేసులో ఏ2 గా ఉన్న వ్యక్తి మైనర్ బాలుడు కావడంతో అతనిపై జువైనల్ కోర్టులో కేసు విచారణ జరుగుతుంది ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తామన్నారు నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఎస్.ఐ చిరంజీవి సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# బైక్ ప్రమాదంలో యువతి మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రం మమత తండ్రి సత్తయ్య వయసు 30 సంవత్సరాలు బుధవారం రోజున వారి పరిచయస్తులు మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన గంగాధర స్వామి తండ్రి దుర్గయ్య అనే వ్యక్తితో కలిసి వేములవాడ నుండి కొడిమ్యాల గ్రామానికి బైక్ మీద వస్తుండగా సుమారు రాత్రి 9 గంటల సమయంలో చెప్యాల గ్రామ శివారులో అతివేగంగా వస్తున్న వారి యొక్క ద్విచక్ర వాహనం లో మృతురాలు మమత యొక్క కాలు టైర్లో చిక్కడంతో వాహనం పైనుండి కిందపడి తలకు తీవ్ర గాయాలు అయినట్లు అదే సమయంలో ఆస్పత్రికి వెళ్లే లోపే మమత చనిపోయిందని డాక్టర్లు నిర్ధారించారని గుర్రం మమత యొక్క తల్లి గుర్రం శంకరవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# నాచుపల్లిలో దారుణ హత్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన మేనేని ప్రేమలత (67) తన యొక్క అవసర పని నిమిత్తం ఈనెల 6వ తేదీ బుధవారం జగిత్యాలకు వెళ్లి తిరిగి రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో తమ గ్రామంలో నాచుపల్లి మర్రి వద్ద బస్సులో నుండి దిగి ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ప్రేమ లత పై దాడి చేసి కొట్టి చంపి తన యొక్క ఇంటి ముందు గల నీరులేని భావి వరకు తీర్చుకుంటూ వెళ్లి అందులో పడేసి హత్య చేసినట్లు మేనేని స్వర్ణలత భర్త రాజనర్సింగరావు ఫిర్యాదు మేరకు గురువారం రోజున కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్య కోర్సు విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఒ గంగా ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, సంజీవ్, స్వరూప, సంధ్య, ప్రశాంత్, వంశీ, ప్రణీత్, రాజశేఖర్, జయదేవ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరంమెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ మనమ్మ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుందని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ అధికార ప్రతినిధిగా కనపర్తి సత్యనారాయణ



**కోరుట్ల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ జిల్లా అధికార ప్రతినిధిగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కనపర్తి సత్యనారాయణను ఎన్ను కున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూగల మారుతి, శ్రీపాద సంతోష్ కుమార్ లు తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ చేతుల మీదుగా నియామాపక పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియ మతులైన సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ సంఘాన్నిఅభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు.ఈ నియామపకం పట్ల బులియన్ మార్కెట్ గౌరవాధ్యక్షులు బెజ్జరపు చంద్రయ్య, అధ్యక్షులు బెజ్జరపు శ్రీనివాస్ , తొగిటి రమేష్ , పబ్బోజి గంగాధర్ , వేగ్యారపు రాము, తొగిటి రమేష్, మడ్డలోజీ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## జోరుగా..హుషారుగా... శ్రీచైతన్య ఫ్రెషర్స్ హంగామా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని జి ఎస్ గార్డెన్స్ లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు జోరుగా.. హుషారుగా సాగాయి. విద్యార్థులు తమ ఆట పాటలతో హోరెత్తించగా,విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టు కున్నాయి.కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, ముసిపట్ల రాజేందర్ లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివితే భవిష్యత్తు లో మంచి స్థానంలో ఉండవచ్చని, సెకండ్ ఇయర్ విద్యార్థులను ఆదర్శం గా తీసుకొని




మంచి మార్కులు సాధించాలన్నారు. ఫస్ట్ ఇయర్ లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని రైతులు వినియోగించుకొని అధిక పంట దిగుబడి సాధించాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** రైతుల పంట పొలాల కోసం శ్రీరాంసాగర్ నుండి విడుదల అయిన నీటిని రైతులు వినియోగించుకుని అధిక పంట దిగుబడి సాధించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడీ కృష్ణారావు అన్నారు.. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువకు వదలడమే కాకుండా వరద కాలువకు రోజుకు 3వేల క్యూసెక్కుల నీటిని మూడు రోజుల పాటు వదులనున్నట్టు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని రైతులు అధిక పంట దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, బోగ రాజగోపాల్ లు తెలిపారు. మండలిఅధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.




## శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు అందరూ ప్రార్థన తో కార్యక్రమం మొదలుపెట్టి ఎంతో సంతోషంగా గడపారు.. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్ రెండవ ఉప గవర్నర్, లయన్స్ క్లబ్ 320జీ మాట్లాడుతూ నేటి సమాజానికి ఇలాంటి పాఠశాలల అవసరం ఎంతగానో ఉందని, విద్యార్థులు కూడా చదువులు అయ్యి పెద్దయ్యాక దేశానికి సమాజానికి తమవంతుగా సహాయ సహకారం అందించాలన్నారు. ప్రధాన వక్త, ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ మానవీయ సంఘ చాలక్ భీమనాతి శంకర్ రక్షా బంధన్ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. రక్షాబంధన్ అనేది కేవలం సోదర సోదరీమణులకే కాకుండా ప్రతీ ఒక్కరూ జరుపుకోవాలని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్ష అంటూ ఒకరికొకరు రక్ష కట్టుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిణి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వేముల రవికిరణ్, వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎలిమిల్ల మనోజ్ కుమార్, సహ కార్యదర్శి కొత్త సందీప్, సభ్యులు అందె శివ ప్రసాద్,తాటికొండ విశాల్, సలహా సమితి సభ్యులు పోతని ప్రవీణ్ కుమార్, సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్,సభ్యులు ముదిగొండ రాజేశం , బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం పాల్గొన్నారు.

**గడి పాఠశాలలో....**ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కోరుట్ల పాఠశాలలో రాఖీ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ప్రేమకి, గౌరవానికి ప్రతీక గా జరుపుకునే ఈ పండగను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ నీవు నాకు రక్షా,నేను నీకు రక్షా, మనిద్దరం దేశానికి రక్షా అంటూ విద్యార్థులందరు ఒకరికొకరు రాఖీ లు కట్టుకున్నారు. రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్,సురేఖ, ధన లక్ష్మి, సుమలత,రాజకుమార్,మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## మందకృష్ణ మాదిగను సన్మానించిన చెట్‌పల్లి లక్ష్మణ్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు తీసుకున్న మొట్ట మొదటిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, సన్నాహక సదస్సుకు ముఖ్య అతిధులుగా వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ పల్లి లక్ష్మణ్ మాదిగ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను యాది చేసుకుందాం : తాళ్లపల్లి తిరుపతి గౌడ్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ..ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో సంఘం కోసం కల్లుగీత కార్మికుల కొరకు ప్రజల కొరకు అహర్నిశలు పనిచేసి ఈ ప్రాంతంలో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరుడైన దేశిని చిన్నమల్లయ్య గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, బైకు ర్యాలీ ప్రారం



భం చేసి జిల్లా నలుమూలల్లో అమరులైన అమరులను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని కల్లుగీత కార్మికులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశిని చిన్న మల్లయ్య నాయకత్వంలో సొసైటీ,టిఎఫ్ టీల ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికే హక్కు ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర హక్కులను సాధించుకోవడం జరిగింది. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్,థమ్స్ అప్ కోక్ కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారు. ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు,ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంపు,సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి చేసి, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ , కక్కెర్ల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి చిన్న రాజయ్యగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రభుత్వ ఆసుపత్రిలో రోజువారి ఓపి సంఖ్య ఎంతో తెలుసుకొని రికార్డులను పరిశీలించినారు అదేవిధంగా ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించినారు ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని,అవుట్‌పేషంటు సేవలు బాగా జరగాలని అన్నారు.డెంగ్యూ మలేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గల వారిని తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు ఆసుపత్రి సిబ్బందికి సూచించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్ సంజనేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ హెచ్ఈఎంఎం ఖాళీలకు ఇంటర్వ్యూ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2లోని ఓసిపి 3లో ఉన్న జనరల్ అసిస్టెంట్ క్యాటగిరి 1 నుంచి జనరల్ అసిస్టెంట్ హెచ్ఈఎంఎంకై అర్హత కలిగిన ఉద్యోగులకు బేస్ వర్క్ షాప్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 62 జనరల్ అసిస్టెంట్ హెచ్ఈఎంఎం ఖాళీలకు గాను అర్హత కలిగిన 16 మంది జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో కమిటీ సభ్యులు డిజిఎం పర్సనల్ పి.అరవింద్ రావ్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డివైఎస్ఇ డ్రిల్ సెక్షన్ రామ కిషోర్, డివైపిఎం వంశీధర్, సంక్షేమాధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేల వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త;**



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అంతర్గం మండలంలో విమానాశ్రయం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లా భౌగోళికం, పరిశ్రమలు, జనాభా వృద్ధి, రవాణా అవసరాలు తదితర అంశాలను మంత్రికి వివరించి, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. కేంద్ర మంత్రి ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించారని, అవసరమైన సాంకేతిక పరిశీలనల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## స్మారక పురస్కారాల ప్రదానోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ స్ఫూర్తి భవన్‌లో డప్పు నాట్యాచార్యులు, జనరంజని కళా సంస్థ వ్యవస్థాపకులు కనకం అంకూస్ 18వ వర్ధంతి సభ కనకం కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. సభలో కళాకారులు ముందుగా కనకం అంకూస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం రేణిగుంట్ల రాజమౌళి, లెల్లెల వెంకటేశ్వర రావు, తాటిపాముల నరసయ్య, పాలవర్తి నాగరాజు, కొట్టే సాంబరాజు, పుల్లూరి సంతోష్‌లకు కనకం అంకూస్ స్మారక పురస్కారాలను ప్రదానం చేశారు. కళా సమాఖ్య సలహాదారులు కాసుపాక రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకంఅంకూస్ కుమారుడు, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, ప్రధాన కార్యదర్శి మాద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సోగాల వెంకటి, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, అల్లి జగ్గయ్య, వీరేందర్, బీరుక లక్ష్మణ్, పరమాత్మ, నూకల మొండి, సలిగంటి సంపత్ తదితరులున్నారు .

## ఘనంగా బిఆర్ ఎస్ నాయకుని జన్మదిన వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ట్రస్ట్ చైర్మన్ ఏకానంధం జన్మదిన వేడుకలను మేడిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు, గ్రామంలోని మహిళలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉల్లెంగుల ట్రస్ట్ ద్వారా నిరంతరం ప్రజల కోసం సేవలు చేస్తున్న మా అభిమాన నాయకుడైన ఏకానందం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని వేడుకున్నామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ.50 లక్షలు అందజేయాలి

**గౌడ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతిగౌడ్**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



ఇటీవల మండలంలోని పోచంపల్లి గ్రామ శివారులో ఇసుక లారీని ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన మద్దికుంట గ్రామానికి చెందిన కేక్కర్ల సురేష్ మృతుడి కుటుంబానికి రూ.50 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని గౌడ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. మృతి చెందిన సురేష్ ఆ కుటుంబంలో పెద్ద దిక్కు లేకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేసారు. ఈ మరణానికి కారణం అయిన ఇసుక క్వారీ యాజమాన్యం, లారీ పైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి రూ .50 లక్షల రూపాయలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు.వారం రోజులలో నష్టపరిహారం చెల్లించకపోతే జిల్లా గౌడ సంఘుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఇసుక క్వారీ ముట్టడి చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,నియోజక వర్గ ఇన్చార్జి గోపగాని నవీన్ గౌడ్,మండల నాయకులు తాల్ల పెల్లి పర్శరాములుగౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షాబంధన్

**జూలపల్లి,ప్రభాతవార్త:**



సనాతన హిందూ ధర్మంలో భాగంగా పెద్దాపూర్ గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు సోదరి భావంతో కలిసి మెలిసి ఉండాలని ఒకరి చేతికి ఒకరు రక్షాబంధన్ ని పురస్కరించుకొని రాఖీ నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అని రాఖీ కట్టించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబసు,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,కొక్కుల భద్రయ్య,గూడూరి నరేష్,చిప్ప వెంకటేశం,ఐక్కని ఉమేష్,జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకే హెల్త్ సెంటర్

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త : పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవనం ను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి అన్నారు. పట్టణంలోని వైయస్సార్ అర్బన్ కాలనీలో ఒక కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను షాకీర్ సిద్ధికి గురువారం పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని. పనులు త్వరగా పూర్తి చేయాలని కార్మికులకు సూచించారు. ఈ భవన నిర్మాణం ద్వారా కాలనీ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని దూర ప్రయాణ భారం తగ్గుతుందని తెలిపారు. వైయస్సార్ అర్బన్ కాలనీలో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు షాకీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నరసయ్య, చంద్రకాంత్, వెంకన్న, సాయిలు, లక్ష్మీ ... లు ఉన్నారు.

## ఇల్లు ఉన్న వాళ్ళకే ఇందిరమ్మ ఇళ్లా ?

**ఇల్లు లేని అర్హులైన వారికి ఇవ్వాలంటూ పిర్యాదు**



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మండలంలోని గోదురు గ్రామంలో ఇల్లు ఉన్న వాళ్లకే ఇల్లు ఇచ్చారంటూ గోదురు గ్రామ వాసి గోపు లలిత అనే మహిళ మండలమండల పరిషత్ కార్యాలయంలో యూడిసికి ఫిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళితే గోదురు గ్రామంలో రాచకొండ సునీత అను వ్యక్తి ఇంటి నెంబర్ 618 నెంబరు గల ఇల్లు ఇప్పటికే ఉందని వారు అందులోనే నివాసం ఉంటున్నారని అని మండల అధికారులకు ఫిర్యాదు చేసింది. ప్రభుత్వం కేటాయించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోటలోని ఇందిరమ్మ ఇండ్లను ఒక బిఆర్ఎస్ నాయ కుడు వారికి దగ్గరి బంధువు అని ఇల్లు ఉన్న వారికి ఇచ్చుకున్నారు అని సదరు పిర్యాదు దారు వాపోతున్నారు. గోదురు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు, కిరాయికి నివాసం ఉంటున్నవారు చాలామంది ఉన్నారని ఇప్పటికే ఇల్లు ఉన్న రాచకొండ సునీతకు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును రద్దు చేసి ఇల్లు లేని వారికి ఇవ్వాల్సిందిగా గోపు లలిత అధికారులను కోరినట్లు సమాచారం.

# పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

**ఐసీడీఎస్ సూపర్వైజర్ షమ్మీ సుల్తాన**



మెట్ పల్లి,ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలు,బాలింతలు సరైన పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ షమ్మీ సుల్తాన అన్నారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఐసిడిఎస్,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా గురువారం గర్భిణి, బాలింతలకు ముర్రుపాల ప్రాముఖ్యత,నవజాత శిశువు ఆరోగ్యం పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,6,7,8, నెలల గర్భిణీ స్త్రీలకు తల్లి పాల ఆవశ్యకత, వ్యక్తిగత పరిశుభ్రత,డెలివరికి ముందస్తు ప్రణాళికపై అవగాహన కల్పించడం జరిగింది.ఇండ్లలో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని , స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు,ఆకుకూరలు, సమృద్ధిగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని తల్లులకు సూచించారు.ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు.అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసము,అన్నప్రాసన,గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు డా. కృష్ణవేణి ,హెల్త్ సూపర్వైజర్ మహేశ్వరి,ఏఎన్ఎం వసంత, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి,రాజేశ్వరి, ప్రమీల,సుజాత,నాగమణి, పద్మ ,శారద,ఆశ కార్యకర్తలు లక్ష్మీ,లావణ్య,గర్భిణిలు,బాలింతలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎంపీడీవో సలీం**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నిత్యం ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ పోతుంటారు కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సలీం సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎంపీడీవో సందర్శించి పరిసరాలను పరిశీలించారు. అనంతరం డాక్టర్ హరీష్ కు పలు సూచనలు చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో తో పాటు ఇబ్రహీంపట్నం ఈవో రామకృష్ణ, భాస్కర్ ఉన్నారు.

## యువతిని నమ్మించి మోసం చేసిన యువకుడు

**-యువకుడి ఇంటి ముందు బైఠాయించిన యువతి**



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ప్రేమించాను పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి ఓ యువతిని లోభరచుకొని, గర్భవతిని చేసి ముఖం చాటేయడంతో.. తనకు న్యాయం చేయాలంటూ యువకుని ఇంటి ముందు యువతి బైఠాయించిన సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బాధిత యువతి కథనం మేరకు..మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బండారి రాజ్ కుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ యువతిని మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని లోబర్చుకున్నాడు. దీంతో సదరు యువతీ గర్భం దాల్చడంతో..విషయాన్ని యువకునికి తెలిపి పెళ్లి చేసుకోమని కోరగా.. తనకు సంబంధం లేదని నేను పెళ్లి చేసుకోనని యువకుడు తెలపడంతో,మోసపోయారని గ్రహించి యువతి తనకు న్యాయం చేయాలంటూ యువకుని ఇంటి ముందు బైఠాయించింది.

# మెట్‌పల్లి వార్త

## ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాజకీయం అంటే మోజు లేదని,ప్రజా సంక్షేమానికి,సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడానికే ఎమ్మెల్యే అయ్యానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండల,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన 58 మంది లబ్దిదారులకు రూ.13,34, 500/ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం లబ్దిదారులకు ఎమ్మెల్యే సంజయ్ అందచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరుకు పార్టీలకతీతంగా అందరిని కలుస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల నివృత్తికి తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,మాజీ సర్పంచ్ లు పీసు తిరుపతి,ఆరేళ్ళ రాజగౌడ్,శ్రీధర్, నాయకులు పుల్ల జగన్,దాకురి వెంకటేష్, సుంకెట గంగాధర్, ఎనగందుల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్,ఒజ్జెల శ్రీనివాస్,బంగారుకాళ్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ లేని స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలతో ఇబ్బందులు

**-తహసీల్దార్ నీత**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో లేఅవుట్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే..మురికి కాలువలు,రహదారుల నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది తహసీల్దార్ నీత అన్నారు.పట్టణంలో 11వ వార్డులో చర్చి వద్ద చాలా రోజుల నుండి మురికి నీరు వెళ్లడానికి ఇబ్బంది ఉన్నందున సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్ తో కలిసి తహసీల్దార్ నీత గురువారం పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. 11వ వార్డులో చర్చి వద్ద లేఅవుట్ లేకుండా ఇళ్ల నిర్మాణం చేసారని,ఆ ప్రాంతంలో మురికి నీరు వెళ్లకుండా ఇబ్బంది అవుతున్నందున అక్కడ సమస్యను పరిష్కరించి మురికి నీళ్లు వెళ్ళటానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపినారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సర్వేయర్ పాలెపు గంగనర్సయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

హర్ ఘర్ తిరంగా ను విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ పిలుపునిచ్చారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భావితరాలకు తెలియపరచి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా 13, 14 లలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయాలని కోరారు. అలాగే ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేయాలని సూచించారు. త్రివర్ణ పతాకంతో ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ డాక్టర్



సత్యనారాయణ, నాయకులు బిద్ది నర్సింలు, దుంపటి ఎల్లెందర్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, కార్యదర్శులు తోక స్వామి, దేవరాజు, కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్యం ఆంజనేయులు, భాష వేణి సత్యనారాయణ, కొక్కు దేవేందర్ యాదవ్, భూత అధ్యక్షులు దేవేందర్ గౌడ్ మహేష్ యాదవ్, దేవేందర్ గౌడ్, రంగు దేవరాజు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## టి సి ఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



టి సి ఎస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం వ్యాస రచన పోటీ నిర్వహించారు. మండలములోని వల్లంపట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 6,7,8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థుల కు జూనియర్ విభాగములో మొదటి బహుమతి సౌమ్య, రెండవ బహుమతి రిశ్వంత్, మూడవ బహుమతి శ్రీనిత్యలు సాధించారు. సీనియర్ విభాగములో మొదటి బహుమతి వినూత్న, రెండవ బహుమతి షణ్ముఖ ప్రియా, మూడవ బహుమతి సాన్వి గెలిచారు. రెండు విభాగాలలో గెలుపొందిన విద్యార్థుల కు బంగారు, వెండి, కాంస్య పథకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యాయులు వంశీధర్, పద్మ, టి సి ఎస్ నిర్వాహకులు హరికృష్ణ, రంజిత్, విద్యార్థులు ఉన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఇల్లంతకుంట ఏ బి వి పి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు గురు వారం నిర్వాహంచారు. నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తాం అని విద్యార్థుల్లో సోదర భావం, జాతీయత, స్వదేశీ భావన, ఆధ్యాత్మిక చింతన మరియు క్రమశిక్షణ పెంపోదించడం, దేశభక్తిని నింపడం ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కెం నాగరాజు, మంద వంశీకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం పాల్గొన్నారు.

## బి టి ఆర్ వ్యవస్థాపకుని జన్మదిన వేడుకలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



బి టి ఆర్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి జన్మదిన దిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో కేకు కట్ చేశారు. అనంతరం అభిమానులు గజ మాలతో సత్కరించారు. అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ మండలంలోని మారుమూల నర్సక్క పేట గ్రామానికి చెందిన పేదల పెన్నిధి తిరుపతి రెడ్డి అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తి తలుపు తట్టి ఉన్నంతలో సాయం చేసే గొప్ప సాయ కారి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఆర్థిక సహాయం అందజేత

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన భూస అంజయ్య అనే వ్యక్తి జీవనోపాధికై దుబాయ్ వెళ్ళగా , గత నెల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబానికి గురువారం ముత్యంపేట గ్రామ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఎండి సయ్యద్ ఉపాధ్యక్షులు పందాల వెంకీ కార్యదర్శి కోయిల వంశీ కోశాధికారి బాల గణేష్ సభ్యులు బాలయ్య వంశీ కృష్ణ సామల సతీష్ గంగాధర్ అఖిల్ చక్కని అఖిల్ సాయిరాం బాల దీరాజ్ పాల్గొన్నారు

## తాటిపల్లి గురుకులంలో మధ్యాహ్న భోజనం తనిఖీ

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల విద్యాలయంలో గురువారం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన్న ను పరిశీలించారు, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పాఠశాలలో లైబ్రరీ ల్యాబ్, ఉపాధ్యాయుల లెస్సన్ ప్లాన్స్ ,టీచింగ్ డైరీలు వివిధ అంశాలపై ఆరా తీశారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు సెక్టోరియల్ అధికారి రాజేష్ ఏపీవో రమణ పాల్గొన్నారు

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

*మల్యాల, ప్రభాతవార్త*



క్రమశిక్షణ, నీతి నిజాయితీలతో మెలగాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైకాలజిస్ట్ కార్పోరేట్ ట్రైనర్ అడ్డిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదువుట, ఏకాగ్రత, క్రమశిక్షణ, పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ర్యాంకులు అత్యధిక మార్కులు అవంతటవే వస్తాయన్నారు.. చిన్ననాటి నుండే పెద్దలను గౌరవించడం, గురువులను పూజించడం ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోగలుగుతామన్నారు.. అనంతరం కళాశాలలో ఘనంగా రక్షాబంధనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

## డబ్బా పాలు వద్దు,,,, తల్లి పాలు ముద్దు

*మల్యాల, ప్రభాతవార్త*

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ముత్యంపేట సెక్టార్ పరిధిలోని తక్కలపల్లి అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషక ఆహారం జాగ్రత్తలను వివరించారు, పుట్టిన బిడ్డకు అమృతం లాంటి తల్లిపాలు అందించాలని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పసుపు రంగులో చిక్కటి పాలు బిడ్డకు అమృతం లాంటివని, డబ్బాపాలు వాడద్దని మురుపాల శక్తి ఎక్కువగా ఉంటుందని ఆరు నెలల పాటు తల్లిపాలే సంపూర్ణ ఆహారంగా బిడ్డకు అందుతుందని వివరించారు, కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి ౖ ,సూపర్వైజర్ పవిత్ర, ప్రధానోపాధ్యాయులు శంకర్ అంగన్వాడీ టీచర్లు కటకం రజిత, మమత, బాబాయి ,సుజాత పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు, 07*



జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు. జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు, స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

## ఆయా గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలంలోని వల్లంపట్ల, ముస్కానిపేట, రేపాక గ్రామాల అంగన్ వాడి కేంద్రాలలో గురువారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవని, అందుకే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. డబ్బా పాలు వాడేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తల్లులకు, బాలింతలకు, గర్భవతులకు తల్లి పాల విశిష్టత గూర్చి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయులు దొడ్ల రేఖ, చిత్రరేఖ, సామ విజయ, హంసలీల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆయా గ్రామాల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# అంతర్గాం ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం ఉన్నత పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలు పాఠశాలలో విద్యార్థిని

విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అల్లీపూర్ కు చెందిన వేద పండితులు అంగడి భువనేశ్వర్ పాఠశాల విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క విశిష్టత వివరించి విద్యార్థుల భవిష్యత్తు కొరకు మంచి సూచనలు చేసి ఆశీర్వచనం అందజేశారు కార్యక్రమ ఉద్దేశాన్ని విద్యార్థులకు తెలియజేయడానికి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం పట్ల అంగడి భువనేశ్వర్ వేద పండితులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు పాఠశాల విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా వెలుగొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య సీనియర్ ఉపాధ్యాయులు చీటి భూపతిరావు ఉపాధ్యాయులు బాలె సరోజ ఎర్రోజు అనిత మాడ రజనీకర్ రెడ్డి భోగ రాజేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు కొండపలుకుల కోటేశ్వరరావు ఫక్రుద్దీన్ శీలం శరత్ లలిత పాల్గొన్నారు

# యూరియా విక్రయల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

**-జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్**

**-సహకార సంఘాల యూరియా విక్రయాల పై సమీక్ష సమావేశం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




యూరియా విక్రయాలలో అవకతవకలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యం లో యూరియా విక్రయాల పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా సహకార అధికారి సి హెచ్. మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ సంయుక్తం గా నిర్వహించిన ఈ సమావేశం లో జిల్లాలోని సహకార సంఘాల లో యూరియా నిల్వలు, విక్రయాలను సంఘాల కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో యూరియా నిల్వల ను ప్రదర్శించాలని, యూరియా ను గరిష్ట చిల్లర ధరకు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. రైతుల పంట విస్తీర్ణం ఆధారం గా యూరియా ను విక్రయించాలన్నారు. యూరియా విక్రయాల్లో అవకవతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ యూరియా విక్రయాల విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. సమావేశం లో ఇఫ్కో జిల్లా మేనేజర్ శ్రీధర్. సహకార శాఖ ఆడిట్ అధికారి ఏం. సత్య నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు రోబోటిక్స్ పైన శిక్షణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లిలో గల తెలంగాణ మోడల్ స్కూల్లో హైదరాబాద్ కు చెందిన సోహం అకాడమీ 8 9వతరగతి విద్యార్థులకు రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోబోటిక్స్ పైన శిక్షణ ఇచ్చారు శిక్షణ ఇచ్చిన వంద మంది విద్యార్థులలో 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఈ విద్యా సంవత్సరంలో వివిధ దశలవారీగా రోబోటిక్స్ పైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్లో విద్యార్థులు పాల్గొనేలా శిక్షణ ఇస్తామని తెలిపారు ఈ శిక్షణలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు శిక్షణ పొందిన విద్యార్థులందరికీ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేష్ సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జనవాసంలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**-ప్రమాదం జరగకముందే తొలగించాలని కోరుతున్న గ్రామ ప్రజలు**

బీర్పూర్ ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో కే.డి.సి.సి బ్యాంకుకు దగ్గరలో విద్యుత్ స్తంభం పగులులు ఏర్పడి ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. కే.డీ.సీ.సీ బ్యాంకుకు నిత్యం ప్రతిరోజు చాలామంది రైతులు వస్తారని అలాగే రోడ్డు గుండా నిత్యం వాహనాల రాకపోకలు ప్రజల రాకపోకలు జరుగుతుంటాయని, పగులు వచ్చిన విద్యుత్ స్తంభంతో భయం భయంగా ఉంటున్నట్టు చుట్టుపక్కల పరిసరాల యువకులు తెలుపుతున్నారు. విద్యుత్ స్తంభం మధ్యలో కింది భాగంలో చిన్నచిన్న పలుగులు ఏర్పడి ఉందని, కడ్డీలతో ఫిక్స్ చేసిన భాగంలో సపోర్టుతో నిలబడి ఉందని వేగంగా వీచే గాలులతో ఏ క్షణంలోనైనా విరిగి రోడ్డుపై పడే ప్రమాదం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. నిత్యం జనావాసంతో రద్దీగా ఉండే ప్రాంతం కావడం వలన ఎటువంటి ప్రమాదం జరగకముందే వీలైనంత తొందరగా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి పగులులు ఏర్పడిన విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ అంగన్వాడి సెంటర్లో గురువారం రోజున ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు సిడిపిఓ మమత తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణీలకు బాలింతలకు ముర్రుపాల ద్వారా లభించే పోషకాలు గురించి తల్లులకు వివరించడం జరిగింది ఇందులో భాగంగా ఆరు నెలల పాపకు అన్నప్రాసనతో పాటు గర్భిణీలకు శ్రీమంతాలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలక్ష్మి రాజశ్రీ ఎ ఎన్ ఎం సంధ్యారాణి రాజ సులోచన అంగన్వాడి టీచర్స్ కళావతి జల రాణి పుష్పలత ఆశ వర్కర్స్ వెధవని గంగ తల్లులు పాల్గొన్నారు

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కొల్వాయి గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో వర్షాలు బాగా కురవాలని గంగమ్మ దేవునికి పూజలు నిర్వహించుకుని కప్పతల్లి ఆట నిర్వహించారు. పూర్వాచారాల ప్రకారం కప్పలకు వివాహం జరిపించి కప్పలను తీసుకొని ఊరంతా తిరగడం ద్వారా మంచి జరుగుతుందని వర్షాలు పుష్కలంగా పడతాయని నమ్మకంతో పూర్వీకులు నిర్వహించిన ఆచారాన్ని నిర్వహించమని గ్రామస్తులు తెలిపారు. గత కొన్ని రోజులుగా సరైన వర్షాలు లేక చెరువులు కుంటలు పూర్తిగా నిండలేదని బావులలో నీరు పూర్తిగా రాలేదని వ్యవసాయానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈసారైనా వానదేవుడు తమ గ్రామాన్ని కనికరించి వర్షాలు కురవాలని వానదేవుని కి మొక్కుకొని పూజలు జరిపించి కప్పతల్లి ఆటను నిర్వహించినట్టు తెలిపారు. డప్పు చప్పుల మధ్య జోడి కప్పల తో గ్రామ ప్రజలంతా రైతులంతా ఏకమై తమ ఊరికి మంచి జరగాలని వర్షాలు పుష్కలంగా కురవాలని పాడిపంటలు పండాలని వాన దేవునికి సంబంధించిన పాటలు కప్పతల్లి ఆట పాటలు పాడుతూ ఇంటింటికి తిరుగుతూ నీటి స్నానాలతో కప్పతల్లి ఆటను జరుపుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజలు యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు గాజర్ల రామచంద్రం గౌడ్,మేసు యేసుదాస్, సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, రంగు లక్ష ్మణ్, తుపాకుల తిరుపతి,లక్ష ్మణ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో రాఖీ పండుగ వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన పట్టణ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో అభ్యాస పాఠశాల చిన్నారుల చేత రాఖి పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పోలీస్ సిబ్బందికి చిన్నారులు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాఖీలు కడుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ప్రతిరోజూ జగిత్యాల ట్రాఫిక్ ను నియంత్రిస్తూ ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డుపైన ఈ ట్రాఫిక్ ని నియంత్రిస్తూ స్కూల్ పిల్లలందరూ వారి యొక్క స్కూల్ కి సురక్షి తంగా చేరుకొని విద్యను అభ్యసించి తిరిగి ఇంటికి వెళుతున్న దానిలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదిగా తెలుపుతూ ప్రతి కుటుంబం పండుగ వాతావరణం లో రాఖీ పండుగ వేడుకలు జరుపుకోవాలని, పట్టణ ప్రజలకు చిన్నారులకు ట్రాఫిక్ పోలీసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తల్లిపాలు అమృతం లాంటివి బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతిలో తల్లిపాల ను ప్రయోజనాలపై ఏర్పాటుచేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. సాధారణ ప్రసవం అయినా, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం వృథా చేయకూడదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యకతను ప్రతి మహిళకూ వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని





తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం,నీరు ఇవ్వరాదని అన్నారు. ఆరవ నెల నుండి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి మాట్లాడుతూ బిడ్డకు కనీసం ఏడాది పాటు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు.తల్లిపాలు ఇవ్వకపోతే బిడ్డలో ఎదుగుదల తక్కువగా ఉండి పోషకాహార లోపం ఏర్పడుతుందని, అనారోగ్యం పాలవుతారని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆధ్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిననాటకం,నృత్య రూపకం ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఒ సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.




## రెనే హాస్పిటల్ లో పిల్లల వైద్యసేవలు ప్రారంభం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



గోదావరిఖని కి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డా" సత్యం బాబు,మంథని పట్టణంలోని రేనే హాస్పిటల్ లో పిడియాట్రిక్ ఒపి వైద్య సేవలు ప్రారంభించినట్లు కరీంనగర్ రెనే హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు.. రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ చిన్న పిల్లల వైద్య సేవలు ప్రతి మంగళ, గురువారం ఉ:9:00 గం నుండి 11:30 వరకు అందుబాటులో ఉంటాయనీ వివరించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో చిన్న పిల్లల వైద్య నిపుణుడు డా.సత్యం బాబు సేవలు మంథని రెనే హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మంథని పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలకోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వీలైనంత వరకు సేవలు గురువారం అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ శాసన సభ్యుడు చందుపట్ల రాంరెడ్డి,పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి, రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పారమిత విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఆగస్టు 5 నుండి 7వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడేట్(జూనియర్స్) ఛాంపియన్ షిప్ పోటీలలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్90కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్ ను పాఠశాల చైర్మన్ డా. ప్రసాదరావు గారు, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్‌రావు,రశ్మిత,వి.యు.యం.ప్రసాద్,వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## మైనారిటీ గురుకులం విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మానకొండూర్ మైనారిటీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకల ఉపన్యాస పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి షేక్ జుబేర్ ఇంటర్ ప్రథమ, సీ. హెచ్. చందు ద్వితీయ విద్యార్థులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా బహుమతులు స్వీకరించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్, అధ్యాపక బృందం అభినందించారు.

## బొమ్మనపల్లి లో చైన్ స్నాచింగ్ కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లో జరిగిన చైన్ స్నాచింగ్ వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో, హుస్నాబాద్ నుండి సైదాపూర్ వైపు జూపిటర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కొండూరు ధనలక్ష్మి తన భర్త ప్రకాశ్ తో కలిసి బొమ్మనపల్లి గ్రామం సమీపంలోని విస్డమ్ హై స్కూల్ సమీపంనకు చేరుకున్న సమయంలో, ఎరుపు రంగు గ్లామర్ మోటార్ సైకిల్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి, ఆమె మెడలో ఉన్న సుమారు 3 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడని తెలిపారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే చిగురుమామిడి పోలీసు స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. స్థానిక ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తూ, సంఘటనకు సంబంధించి ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే దొంగను పట్టుకుంటామని ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు.

## మండలంలో రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని బీజేపీ పాదయాత్ర

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి,రంగు భాస్కరచారి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులను చేపట్టాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరచారి డిమాండ్ చేసారు. గురువారం మానకొండూరు మండలంలోని ప్రధాన రోడ్లల మరమ్మత్తులను చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో ని తూర్పు దర్వాజా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు బిజెపి నాయకులు పాదయాత్ర ను చేపట్టారు. అనంతరం మండల తహసిల్దార్ విజయ్ కుమార్ కు బీజేపీ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి , ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ మానకొండూరు నుండి వేగురుపల్లి, చెంజర్ల నుండి పచ్చునూర్, పచ్చునూర్ నుండి ఊటూరు వరకు రోడ్డు గుంతలు గుంతలుగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే ప్రధాన రహదారులను మరమ్మత్తుల ను చేపడతామని ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఇచ్చి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యను పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పది రోజుల్లో పల్లెల్లోనే రహదారులను మరమ్మత్తులు చేపట్టకుంటే బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు అప్పని తిరుపతి, అంబటి తిరుపతి రాజు, మియాపురం లక్ష్మణ చారి, సొన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, మావర్ల కొటేశ్వర్, పోచంపల్లి శ్రీనివాస్, అశ్విన్ తేజ, ఆరెపల్లి సునంద్ రమణయ్య, ప్రదీప్ యాదవ్, రమేష్ పటేల్, శ్రీహరి, ముద్దసాని వెంకట్ రాజి రెడ్డి, భాస్కర్ రెడ్డి,భూమయ్య, కొండ్ర వరప్రసాద్, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వెల్ది లో జాతీయ చేనేత దినోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని వెల్ది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా నేత సహకార సంఘ భవనంలో చేనేత వస్త్ర తయారు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. గ్రామంలో క్షేత్ర పర్యటనలో భాగంగా చేనేత కార్మికుడు కోమటి రామచంద్రం తయారు చేపడుతున్న వస్త్రాలను పాఠశాలలోని ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేఖ, రఘురాం శర్మ, పీఈటీ లు వెంకటేష్, హరిప్రియ ,తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో టేబుల్ టెన్నిస్ పోటీలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



క్రీడల ద్వారా విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని,విజయం సాధించడానికి ఆసక్తి పెంపొందించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ హైస్కూల్ (సిబిఎస్ఇ) ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. బుధవారం ప్రారంభించినటువంటి టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ పాఠశాల నుంచి విచ్చేసినటువంటి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చాటుతూ క్రీడా రంగానికి వన్నెతెస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ క్రమంలో రెండో రోజులో భాగంగా నిర్వహించేటువంటి టీం ఈవెంట్లో అండర్ 14 బాలికల విభాగంలో టీం ఈవెంట్లో విపిఎస్ పబ్లిక్ స్కూల్ టైం స్కూల్ పై ఒక పాయింట్ తేడాతో గెలిచిందన్నారు. అండర్ 17 విభాగంలో ప్రకాష్ సినర్జీ స్కూల్ 30 పాయింట్ల తో సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పై గెలిచిందన్నారు.అండర్ 19 విభాగంలో ప్రకాష్ సినర్జీ పాఠశాల సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పై 30 పాయింట్ల తేడాతో గెలిచిందన్నారు.






# హుజురాబాద్‌లో.. కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించిన పోలీసులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు గురువారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిండ్లవాడ ప్రాంతంలోని ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి వెంకట రమణ, ఎసిపి మాధవిలు మాట్లాడుతూ పట్టణంలోని మామిండ్లవాడ ప్రాంతంలో అనుమానితులను, అనుమానిత ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సైబర్‌క్రైం వాటిపై వారికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మీ ప్రాంతాలలో ఎవరైన అనుమానిత వ్యక్తులు ఉన్న, అనుమానిత ప్రదేశాలైన తమ దృష్టికి తీసుకురావాలని వారు వెల్లడించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాల నాశనమవుతున్నాయని, వాటిని ఎక్కడ, ఎవరు అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. యువత అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అద్దెకు ఇల్లు ఇవ్వబోయే వారు ముందుగా వ్యక్తుల గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకే ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. నేటి యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,



డ్రగ్స్ అరికట్టేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను డిసిపి వెంకటరమణ, ఎసిపి మాధవి, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సరైన పత్రాలు లేని 57 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలను, 8ట్రాక్టర్లను, రెండు బుల్డోజర్లను, ఒక కారును సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ కె లక్ష్మీనారాయణలతో పాటు ఎస్సైలు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లదే హవా

## ఏదైనా కొనేస్తారు.. మాయం చేస్తారు..

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో కాంట్రాక్టర్ల హవా కొనసాగుతుంది.. వారు చెప్పిందే శాసనం..చేసేదే వేదము అన్నటుగా కాంట్రాక్టర్ల వ్యవహార శైలి కొనసాగుతుండటం విశేషం.. ప్రతి పనికి ఒక రేట్ నిర్ణయించుకొని కొనేస్తారు..లేదంటే ఫైల్స్,ఎంబి రికార్డ్స్ మాయం చేసేస్తారు... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నవారికి అధికారులు కొమ్ము కాస్తుండటం కరీంనగర్ జిల్లా అధికారులకే దక్కిందనే విమర్శలు లేకపోలేదు.. రికార్డులు మాయం: ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రికార్డుల మాయం అనేక అనుమానాలను కలిగిస్తుంది...స్మార్ట్ సిటీ పనుల్లో స్మార్ట్ దోపిడి చేసిన కొంతమంది కాంట్రాక్టర్లు ఏకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాల్సిన రికార్డులు,ఫైల్స్ మాయం చేస్తుండటం విడ్డూరంగా ఉందనే చెప్పుకోవచ్చు..చేసిన పనులకు ఎంబి ఆధారంగా బిల్లులు చెల్లింపు అధికారులు చేస్తారు..కానీ బిల్లులు చెల్లించినవెంటనే సదరు రికార్డులు,ఫైల్స్ మాయం అవుతుండటం అక్కడ జరిగిన అవినీతికి అద్దం పడుతుంది...సీసీ కెమేరాలు ఏర్పాటు,జంక్షన్ ల పునర్నిర్మాణం, కొత్త సీసీ రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి పనిలో భారీగా అవినీతి కంపు కొడుతుంది...ఆ అవినీతికి అధికారులు సహకరిస్తుడటం విశేషం...గత కొంతకాలంగా నగర పాలక సంస్థకు కమిషనర్ లుగా ఐఎఎస్ అధికారులు ఉన్నప్పటికీ కూడా అవినీతిని కంట్రోల్ చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది..ఏది ఏమైనప్పటికీ కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతి గుట్టు,పూర్తి స్థాయిలో బయటకు రావాలంటే స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని విచారణ జరిపిస్తే ఒకవైపు ప్రభుత్వ ఖజానాను,మరోవైపు ప్రజా ధనాన్ని కాపాడినవారు అవుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు....

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

## ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఎమ్మార్పిఎస్ వ్యవసాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ డిమాండ్ చేసారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురా బాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో ఈ నెల 13న హైద్రాబాద్‌లో వికలాంగులు, వృద్ధుల మహాగర్జన విజయవంతం చేయాలని ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పిరాపలన కాలంలో వికలాంగులకు, వృద్ధులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని, వారు పరిపాలించిన కాలమంతా కేవలం నామ మాత్రపు పించన్లే అందించారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల బాధలు, కన్నీళ్లు తెలిసిన తనకు వారి ప్రయోజనం కోసం పోరాటం చేసామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనూ, టిడిపి ప్రభుత్వ హయాంలోను పించన్ దారులకు ఎలాంటి లబ్ది చేకూరలేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల మంది వికలాంగులు, వృద్ధుల పించన్ దారులు ఉంటారని, వీరందరిని మోసం చేసిన రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని, మాట తప్పితే త్వరలోనే సీటు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ నెల 13న నిర్వహించే సభకు ముందు పించన్ల పెంపు చేయకపోతే సిఎం సీటు నుండి రేవంత్‌రెడ్డి గద్దె దింపడానికి నడుం కడుతామని, ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసిఆర్ ప్రజల సమస్యల పట్ల అసెంబ్లీలో మాట్లాడాలని అన్నారు. ముఖ్యమంత్రిగా విఫల మయ్యారని ప్రజలు ఆయనను పక్కన పెట్టారని, పెన్షన్ పెంచకపోయిన ప్రతిపక్షం మౌనంగా ఉంటుందేమో.. ఎమ్మార్పిఎస్ మౌనంగా ఉండదని మందకృష్ణ హెచ్చరించారు. పెన్షన్లు పెంచడమా.. రేవంత్ రెడ్డి రాజీనామా చేయడమా.. తెలుసుకోవడమే సభ ప్రధాన ఉద్దేశ మన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకులు మారెపల్లి శ్రీనివాస్, తునికి వసంత, వికలాంగుల సంఘం నాయకులు రాఘవుల శ్రీనివాస్‌లతో పాటు పలువురు వికలాంగుల సంఘం నాయకులు, వికలాంగులు, ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్‌రాం విగ్రహ ఆవిష్కరణ..

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ చౌరస్తాలో ప్రతిష్ఠించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం విగ్రహాన్ని గురువారం పద్మశ్రీ మందకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని నేటితరం నాయకులు స్ఫూర్తిగా తీసుకుని, సమాజాన్ని బాగుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు వర్దినేని రవీందర్‌రావు, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్‌రెడ్డి, సింగాపూర్ మాజీ ఎంపిటిసి గుడిపాటి సరిత, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు, మారెపెల్లి శ్రీనివాస్, డాక్టర్ శేఖర్, ఇంద్రనీల్‌రెడ్డి, ఖాలీద్, తిరుపతి, సమ్మయ్య, సారయ్యలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని చేనేత సహకార సంఘ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరు కాగా చేనేత సహకార సంఘ మాజీ అధ్యక్షులు గోనె శంకర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన కోరుట్ల ఎం ఎల్ ఏ కల్వకుంట్ల సంజయ్ గారు ఈ సందర్భంగా ఎం ఎల్ గారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ను ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని, భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత అన్నారు. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్ కుమార్, టిఆర్ఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, చెన్న విశ్వనాథం, మచ్చ కవిత, పద్మశాలి కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాచందర్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్,యువత మాజీ అధ్యక్షులు ఎక్కలదేవి నవీన్ , ముల్క ప్రసాద్, ఆడెపు నరేష్, చేనేత సహకార సంఘ వాటాదారులు అందె వెంకట్రాజం, ఎంబేరి భూమేశ్వర్, మచ్చ రాజం,రుద్ర సుధాకర్, అల్లె సదాశివ్, మిట్టపల్లి లింగం, భీమనాతి రాజేశ్వర్ , మిట్టపల్లి రాజశేఖర్ , వాసాల లక్ష్మీ నారాయణ, అందె రమేష్, కముటం ఉదయ్, వాసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రధాని నరేంద్రమోడికీ రాఖీ పంపిన విద్యార్థులు




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ ఆపరేషన్ సింధూర్ ను చేపట్టి విజయం సాధించిన విషయం తెల్సిందే. ఈ సందర్భంగా భారత సైన్యం, భారత ప్రధానమంత్రి ప్రదర్శించిన ధైర్య సాహసాలకు పిల్లలు ఆకర్శితులై, దేశానికి నాయకత్వం వహిస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అభిమానపూర్వకంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు స్వయంగా రాఖీ తయారుచేసి పంపారు. ఈ రాఖీ తయారీలో పాఠశాల విద్యార్థినీలు భానుజ్ఞ సంజన, సాయిశ్రీ, శరణ్య, మనుశ్రీ, పూజ, లిఖిత, చైత్రవి పాల్గొన్నారు. భారత్ లోని 140 కోట్ల ప్రజలకు రక్షణగా నిలిచిన ఆకాశ్, బ్రహ్మోస్, రాఫెల్, ఎస్400 చిత్రాలను ఈ రాఖీలో పొందుపరిచారు. ప్రజలకు రక్షణ కల్పించే నాయకునికి రక్షాబంధనం పంపినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర విద్యార్థులు తయారీలో పాల్గొన్న పిల్లల్నీ ప్రశంసించారు.రాఖీ తయారు చేయడానికి పాఠశాల ఉపాధ్యాయులు చావ్లా లక్ష్మీ నారాయణ, చందా నాగరాజు, బాస సుమలత, పీస్క వేణు లు గైడ్ టీచర్లుగా వ్యవహరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కృష్ణమోహన్ రావు తెలిపారు.

# ఈ నెల 14న హైదరాబాద్ టీహబ్, టీవర్క్స్ సందర్శనకు కోరుట్ల, మెట్‌పల్లి విద్యార్థులు




**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల, మెట్‌పల్లి పట్టణ డిగ్రీ కాలేజీల విద్యార్థులను స్వంత డబ్బుతో హైదరాబాద్ టీ హబ్,టీవర్క్స్ సందర్శనకు ఈనెల 14న తీసుకెళ్ల నున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ అన్నారు. కోరుట్లలో గురువారం పలు డిగ్రీ కాలేజీలను సందర్శించి విద్యార్థులకు టీ హబ్,టీవర్క్స్ ను వివరించారు. స్టార్టప్ రంగంలో ప్రపంచంలోనే తెలంగాణకు ఓ సుస్థిర స్థానాన్ని సాధించిన టీహబ్ ని సందర్శించడం ద్వారా మీకు కొత్త ఆలోచన విధానాలు వస్తాయన్నారు. గతంలో కూడా మన నియోజకవర్గ విద్యార్థులు టీహబ్,వీహబ్ ని సందర్శించిన అనంతరం ఇది ఒక కొత్త ప్రపంచమని చాల అనుభవాలు ఎదురవుతాయన్నారు విడతల వారీగా అందరు విద్యార్థులను టీహబ్, వీహబ్ సందర్శనకు తీసుకెళ్తానని ప్రతి ఒక్కరు ఉన్నత స్థానంలో ఉండటమే నా ధ్యేయమని విద్యార్థులకు వివరించారు.రాష్ట్రంలో కేటీఆర్ ఐటీ మంత్రిగా అయిన తరువాత ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కష్టపడితే ఉద్యోగ, స్వంత వ్యాపార రంగంలో తెలికగా రాణించొచ్చని అన్నారు. విద్యార్థులకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, ఏ అవసరమొచ్చిన నన్ను సంప్రదించొచ్చని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, పోతని నవీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

# 20వ రక్షణ త్రైపాక్షిక సమీక్షలో 10అంశాలపై దృష్టికి తీసుకెళ్లాం

ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో బుధవారం జరిగిన 20వ రక్షణ త్రైపాక్షిక సమీక్షలో 10 అంశాలపై ఎఐటియుసి పక్షాన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ తెలిపారు. సింగరేణిలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉందని వెంటనే డాక్టర్లను నియమించాలని, ఎల్1 పేరుతో నాసిరకమైన మందులను సప్లయి చేయటం సరికాదని, ఈ మధ్యకాలంలో మందుల కొరత వల్ల కార్మికులు ఇబ్బందులు పడే పరిస్థితులను వివరించడం



జరిగిందని పేర్కొన్నారు. ఓసిపి 3లో, సర్వేస్ డిపార్ట్మెంట్లో ఉన్న ఖాళీలను ఫిట్టర్స్, ఎలక్ట్రిషన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఫోర్మెన్స్, జనరల్ అసిస్టెంట్ల ఖాళీలను వికెపి మైన్ నుంచి తీసుకొని ఖాళీలను నింపాలని విజ్ఞప్తి చేశారు. ఓసిపి 3లో ఉన్న డీజిల్ బోజర్స్, డంపర్స్, గ్రేడర్స్, దోజర్స్, సర్వే ఆఫ్ అయినా మిషనరీ స్థానంలో కొత్త మిషన్లు తీసుకురావాలని, నాణ్యమైన స్పేర్ పార్ట్లను అందించాలని కోరినట్లు తెలిపారు. కోల్‌కారిడార్ రోడ్డును వెంటనే ప్రారంభించాలని చెప్పామని, గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌లో రేడియాలజిస్ట్లను, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్ ఖాళీలను నింపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మరో ఐదు అంశాలపై విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వీటిపై యాజమాన్యం సానుకూలంగా స్పందించడం జరిగిందనితెలిపారు. ఆయనతోపాటు నాయకులు ఎల్.ప్రకాష్, సాంసంగ్, గంధం సాంబశివరావు, ఆవుల రవికుమార్, మామిడి మహేందర్ ఉన్నారు

# పెద్దపల్లి వార్త

## జిడికె 2, 2ఎ గనిని సందర్శించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిని జిఎం డి.లలిత్ కుమార్ గురువారం సందర్శించారు. 2 సీమ్‌లోని ఎస్ఎస్13/2ను పరిశీలించారు. జిడికె 2ఎ సెక్షన్ జీవితకాలం పెంచే భద్రతా అవగాహన, 1 సీమ్‌ను తిరిగి తెరవడం గురించి సలహాలు ఇచ్చారు. విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి జరపాలని సూచించారు. జిఎం వెంట ఏజెంట్ డి.రమేష్, భద్రతా అధికారి టి.శంకర్, ఇంజనీర్ ఎస్.హరీష్ ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఐసిడిఎస్ సూపర్ వైజర్ అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో రాంమందిర్ సెక్టార్ లయన్స్ క్లబ్ శ్రీకారం సహకారంతో ఎల్బీనగర్ 2 సెంటర్ పరిధిలోని ఎల్బీనగర్ 1, కాకతీయ నగర్ 2, కల్యాణ్ నగర్ 2, తిరుమల నగర్ 4, రమేష్ నగర్ 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ అలేఖ్య పటేల్ తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంమందిర్ సూపర్ వైజర్ ముత్యం జమున, రామగుండం లయన్స్ క్లబ్ శ్రీకారం అధ్యక్షులు పోగుల వకుళ, సెక్రటరీ ఆడేపు ఉష్మశ్రీ, సభ్యులు కె.మంజుల, ఉషారాణి, ఎ.సునీత, జి.విజయ, అంగన్‌వాడీ టీచర్లు ఎస్.జయసుధ, శారద, భాగ్యలక్ష్మి, పావని, వాణి, మల్లీశ్వరీ, పద్మ, అంగన్‌వాడీ ఆయాలున్నారు .

## హెల్మెట్ ధరించిన మహిళలకు గిఫ్ట్‌ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ట్రాఫిక్ నిబంధనలు పాటించిన, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన మహిళలకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని టి జంక్షన్ వద్ద ఎసిపి సిహెచ్.శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్, ఎస్ఐ జి.హరిశేఖర్ గురువారం గిఫ్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని, ట్రిబుల్ రైడ్, సిగ్నల్ జంప్‌లు చేయరాదని, స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, ఒకవేళ నడిపితే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఢిల్లీ ఓబీసీ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు

42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమిస్తాం

ఓదెల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు. బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు ఓబీసీలపై చిత్తశుద్ది లేని రాజకీయాలు నడుపుతున్నారని ఈ పార్టీలు ఓబీసీలకు మద్దతుగా నిలవకపోతే రానున్న రోజులలో తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఓబీసీ ధర్నా ఢిల్లీలో విజయవంతం అవడం 42 శాతం రిజర్వేషన్లు సాధించే మార్గం సుగనమైందని అన్నారు అనంతరం జయశంకర్ సర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు పలువురు మంత్రులను కలిసి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుల సదాశివ్ జంగం కొమురయ్య , అల్లం సతీష్, వంద , సమ్మయ్య , తదూరి శ్రీమాన్ , కొండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు


సుల్తానాబాద్ ప్రభాతవార్త:



చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి అన్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూసాల రోడ్ లో దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి చేనేత కార్మికులను నూలు పోగులతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని కులస్తులు చైతన్యంతో ముందుకు సాగి రాజకీయంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అమలయ్యే చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను కార్మికులకు పూర్తి స్థాయిలో అందేటట్లు చూడాలని రామ్మూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఓదెల మల్లికార్జున దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున ల నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐల రమేష్ , సాయిరి మహేందర్, సామల హరికృష్ణ , గుండ మురళి, తుమ్మ రాములు, రాజేంద్ర ప్రసాద్, రవి, చంద్రమౌళి, చిప్ప భాస్కర్, ధనుంజయ్, వెంకటేష్, బిక్షపతి, ఆంజనేయులు, శ్రీనివాస్, వర్తక సంఘం, చేనేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

## నేత్రదానంతో అందులో జీవితాల్లో వెలుగులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



నేత్రదానంతో అందుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. మండలం లోని గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈద రాజమ్మ నేత్రాలను సదాశయ ఫౌండేషన్ కు అందజేశారు. దశదినకర్మ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో రాజమ్మ సంస్మరణ సభను నిర్వహించారు. రాజమ్మ భర్త సత్యనారాయణ రెడ్డికి నేత్రదాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ రాజమ్మ కండ్లను దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపు అందించారన్నారు. నేతదానం అంటే ఎవరు భయాందోళనకు గురికా వద్దని నేత్రాల పై ఉన్న పొరను మాత్రమే తీస్తారని కళ్ళను దానం చేయడం వల్ల అందుల కళ్ళల్లో వెలుగు నింపుతున్నారని ప్రతి ఒక్కరు నేత్ర దానానికి ముందుకు రావాలని అన్నారు. నేత్ర దానంపై అవగాహన కల్పిస్తున్న సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ కుటుంబ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు క్యాతం మల్లేశం, తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పక్కా సమాచారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# బీసీ ల పేరుతో ముస్లింలకు రిజర్వేషన్‌లు ఎలా ఇస్తారు..?

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త,** ముస్లింలను బీసీ రిజర్వేషన్ జాబితా నుంచి తొలగించితే బీసీలకు రిజర్వేషన్ పెంచడానికి బిజెపి సిద్ధంగా ఉందని బీసీల పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ ఆడే నాటకాన్ని ప్రజలు గమనించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ దుయ్యబట్టారు. చొప్పదండి మండలం ఆర్నకొండలో బిజెపి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీ సన్నాహ సమావేశంలో తాళ్లపల్లి శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో జాతీయ భావాలను పెంపొందించడానికి బిజెపి తిరంగా ర్యాలీలు నిర్వహిస్తుందని అదే మాదిరిగా రాబోయే వారం రోజులలో మండలంలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. బిజెపి నిర్వహించే తిరంగా ర్యాలీ ద్వారా యువకులలో రాజకీయ కార్యకర్తల్లో దేశభక్తిని పెంపొందించాలని, ప్రతి కార్యకర్త ఈ తిరంగా ర్యాలీలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. 70 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బీసీలను పట్టించుకోలేదని , రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా దేశంలో ప్రధానమంత్రిగా బీసీ ని నియమించుకోలేని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దొడ్డిదారిన రిజర్వేషన్లు కల్పించడానికి జంతర్ మంతర్ లో జరిపే నాటకాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా



రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపిటిసి ఫోరం మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య, తోట కోటేష్, మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి బైరగోని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్ , పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, జక్కుల అంజయ్య, ఊకంటి నరసింహా రెడ్డి, గోపు మల్లారెడ్డి, కుక్కల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, దయ్యాల శేఖర్, గుండె వెంకటేష్, దూస చిరంజీవి, మొగిలి శంకర్, మహేష్, దుష్యంత్ రెడ్డి, గుంట ఐలయ్య, కొమ్ము రమేష్ , రమేష్, నిమ్మల కుమారస్వామి, రాజు పాల్గొన్నారు

# ఖాదీ చేనేత వస్తువులను ఆదరించండి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఖాదీ చేనేత వస్త్రాలనువీలైనంత వాడుతూ చేనేత కళాకారులను ప్రోత్సహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో చేనేత కార్మిక సంఘం సామాజిక భవనంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షులు ఉడత రాజేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం 2015 ఆగస్టు ఏడవ తారీఖును జాతీయ జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిందని స్వతంత్రం వచ్చిన తర్వాత 68 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధితో నేత వస్త్రాల అమ్మకాలు పెంచడానికి వివిధ చర్యలు తీసుకున్న ఫలితంమోడీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఖాదీ చేనేత వస్త్రాల అమ్మకం 447!! పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.1905 వ సంవత్సరం ఆగస్టు ఏడవ తేదీన బాలగంగాధర తిలక్, లాలా లాజపతి రాయ్,బిపిన్ చంద్ర పాల్ స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారని అదే ఆగస్టు 7వ తేదీని చేనేత దినోత్సవం గా మోడీ ప్రకటించారని వివరించారు.కార్యక్రమంలో ఎలిగేటి రాజు, అడిగొప్పుల సాయికిరణ్, అలిశెట్టి రంజిత్ కుమార్, ఉడుత రమేష్, ఎలిగేటి మల్లేశం, శ్రీనివాస్ , లక్ష్మీ ్మ నరసయ్య, దామోదర్, లక్ష్మీ ్మరాజం, తిరుపతి, కనకయ్య, అలిశెట్టి కనకయ్య అడిగోప్పుల శంకరయ్య, కళ్లెం రవీందర్ రెడ్డి, దండే వెంకటేష్, బుస భీమయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య ఆద్వర్యంలో చేనేత దినోత్సవ ఉత్సవాలు నేతన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మేన్ ఇప్పనపల్లి విజయలక్షి ్మమాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచేనేత కార్మీకులు ఎదురుకొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవలేనని కోరారు. చేనేత కార్మీకులకు కూడా ఫించన్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లకు ప్రస్తుతం ఇస్తున్న 5లక్షలు కాకుండా అదనంగా 5లక్షలు కలిపి 10లక్షలు రూపాయలు ఇచ్చి చేనేత కార్మీకులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వల్లాల క్రివష్ణహరి, క్యాతం పురుషోత్తం, ఎన్నం మునిందర్, దూస రాము, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి సిరిపురం మల్లేశం మంచికట్ల విఠల్, జక్కని మల్లేశం, ఎలిగేటి శ్రీనివాస్, కళ్యణడపు శ్రీనివాస్ గుండ నర్సయ్య ,మారం పెల్లి నాగభూషణం, చేనేత కార్మీక సంఘం, పవర్ లూం యాజమాన మరియు కార్మీక సంఘం తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనం పోటీలలో విద్యార్థి ప్రతిభ

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి చిత్రలేఖనం పోటీలలో జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటారు ఈ మేరకు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కరీంనగర్లో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలలో పాఠశాలలో చదువుతున్న టీ తరుణ్ కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచి గీసిన చిత్రలేఖనం జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలువగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి విద్యార్థిని కి బహుమతి ప్రధానం చేసి అభి నందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు అలాగే గైడ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాసిబ్బంది అభినందించారు



# పురపాలక సంఘంలో తల్లిపాల వారోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని పురపాలక సంఘంలో పురపాలక సంఘం కమిషనర్ కీర్తి నాగరాజు అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు పట్టణంలోని ప్రాథమికోన్నత ఆసుపత్రి సూపర్వైజర్ జి శ్రీదేవి మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణీ స్త్రీలు మహిళా సంఘాలు ఆశా వర్కర్లు మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



# 9 నుండి 12 వరకు హర్ ఘర్ తిరంగా యాత్ర

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఈనెల 9 నుండి 12 వరకు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేసే విధంగా కార్యచరణ రూపొందించడం తో పాటు 12న మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుండి అంగడిబజార్ వరకు ప్రజల భాగస్వామ్యంతో తిరంగా యాత్ర జరపాలని నిర్ణయించి నట్లు అధ్యక్షులు మల్లేశం తెలిపారు, కార్యక్రమంలో వెంకటస్వామి యాదవ్, సంఘని రవి, కొల్లూరి గంగాధర్ ,కెల్లేటి రమేష్ బొట్ల ప్రసాద్, రాజన్న, రాజశేఖర్ ,ఆనందం ,మల్లేశం, రాములు, శ్రీనివాస్ ,శ్రీకాంత్, నీలం రవి, రు త్త కిషన్, జనగం రాములు, కొను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం రోజున తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తల్లులకి మొదటగా వచ్చే ముర్రుపాలు బిడ్డకు గంటలోపు పట్టించాలని అందులో రోగ నిరోధక శక్తి ఉంటుందని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారము అన్నప్రాసన తో ప్రారంభించాలని తల్లికి పాలు ఉన్నంతవరకు బిడ్డకు ఇవ్వల ని తల్లిపాల వల్ల తల్లికి బిడ్డకి ఉన్న లాభాలను తెలియచేయడం జరిగింది బాటిల్ పాలవల్ల బిడ్డకు కలిగే నష్టాల గురించి తెలియ జేయడమైనది. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ నర్సింగరాణి ,సూపర్వైజర్ రేణుక, డాక్టర్ శిరీష హెల్త్ సూపర్వైజర్ అన్నపూర్ణ అంగన్వాడీ టీచర్స్ లక్షి ్మ ,ఎల్లమ్మ,ఆశా వర్కర్లు తల్లులు పాల్గొనడం జరిగింది..

# ముత్యంపేటలో చేనేత కార్మికుల దినోత్సవం



**మల్యాల, ప్రభాత వార్త** మల్యాల మండలం ముత్యంపేటలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా చేనేత కార్మికు లైన జనార్ధన్, భూమయ్య, మల్లేశం ఎల్లయ్య, మల్లయ్య లను ఘనంగా సన్మానించారు,కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ములుక మల్లయ్య,నాయకులు సామల దేవర్నాజ, బాలే సంజీవ్, కట్కూరు రాజేశం,, బాలే కుమార్,చక్రధర్ వంశీకృష్ణ,శ్రీనివాస్ ,మహేందర్, సతీష్ పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

## ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలోని ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్ ద్వారా మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అనుమానాస్పద లింకులు, ఎస్ఎంఎస్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. అలాగే, గంజాయి దుర్వినియోగం పట్ల యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో గంజాయి వినియోగం పెరుగుతున్నదీ, దీనివల్ల ఆరోగ్యమే కాకుండా భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మొబైల్ గల్లంతు అయినప్పుడు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ లాక్ చేయడం, ట్రాక్ చేయడం వంటి విషయాలు కూడా వివరించారు. ప్రజలు ఈ పోర్టల్ గురించి తెలుసుకునిఉపయోగించుకోవాలనిసూచించారు ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని వినియోగిస్తున్నారని సమాచారం ఉంటే వెంటనే 100 కు లేదా1908 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని మద్యం సేవించి వాహనాలు నడుపుతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం విరిగిన విద్యుత్తు స్తంభాలు

ప్రభాతవార్త కోనరావుపేట:



టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆరు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. కోనరావుపేట మండలం సుద్దాల మంగళ పల్లె ప్రధాన రహదారి మీదుగా రైతులకు సరఫరా అయ్యే విద్యుత్ స్తంభాలు టిప్పర్ డ్రైవర్ వల్ల విరిగిపోయాయి. బుధవారం రాత్రి టిప్పర్ మంగళ పల్లెలో అన్లోడ్ చేసి టిప్పర్ జాకిని కిందికి దించక అలాగే వెళ్లడంతో సుద్దాల మంగళ పల్లె కల్వర్టు ఆవరణలో విద్యుత్తు వైర్లు తట్టుకొని ఆరు స్తంభాలు విరిగిపోయాయి. దీంతో సుమారు పదిమంది రైతుల పొలాలకు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. సెస్ అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలు బిగించి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

## రాజన్న ఆలయంలో అభిషేక సేవలు రద్దు

వేములవాడ, ప్రభాతవార్త:

శ్రావణ మాసం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు భక్తులు భారీగా తరలి వస్తున్న నేపథ్యంలో సమయ పరిమితుల కారణంగా నిర్ణీత తేదీల్లో భక్తులచే జరిపించబడే అభిషేక సేవలు రద్దు చేస్తున్నట్లు ఈఓ రాధాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 శుక్రవారం వరలక్ష్మి వ్రతం, ఈ నెల 9న శనివారం రాఖీ పౌర్ణమి, ఈ నెల 15న శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం, ఈ నెల 16 శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అభిషేక సేవలు రద్దు చేసినట్లు వివరించారు. పూజలు సమయానికి అనుగుణంగా నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు

## -వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి నాగం కుమార్

చందుర్తి ఆగస్టు 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం దేవుని తండాలో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి, తీజ్ ఉత్సవాల్లో చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ పాల్గొని గిరిజనులకు తీజ్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో తీజ్ ఉత్సవాలను గిరిజన మహిళలు ఘనంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, రామిని సాయి, అమర బండ సాయి, వట్టిమల్ల రవి, అజ్మీరా గణేష్, బాలు గిరిజనులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి, ఆగస్ట్ 07: ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రం తో పాటు నర్సింగాపూర్, సనుగుల ప్రభుత్వ పాఠశాల్లో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సోదర భావంతో రాఖీలు కట్టుకుని మనందరం ఒకరికి ఒకరం రక్షగా, అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లడుతూ ఈ రాఖీ పండగ ఒకరి మద్య ఒక్కరికీ సోదర భావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుం దన్నారు. రాఖీ పౌర్ణమ పండుగను కొన్ని ప్రాంతాలలో విశేషంగా శ్రావణ పౌర్ణమి, జంద్యాల పూర్ణిమా గా పిలుస్తారు అన్నారు. అన్నాచెల్లెళ్ళ, అక్కాతమ్ముళ్ళ మధ్యన ప్రేమానురాగాలకు సూచికంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్రియ, మాదవి, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస పోటీలు

చందుర్తి, ఆగస్టు 07 : ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వేములవాడ డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీలో నర్సింగాపూర్ విద్యార్థులు వ్యాస రచన పోటీలో ప్రథమస్థానం గంగుల శ్రీచరణ్ ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానం అర్గవపల్లి అక్షయ ద్వితీయ స్థానం వొరగంటి రిచిత గెలుపొందగా ప్రధానోపా ధ్యాయులు జితేందర్ బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా తీజ్ ఉత్సవ వేడుకలు

చందుర్తి, ఆగస్టు 07: ప్రభాతవార్త:

చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో బుధవారం ఘనంగా బంజారా బతుకమ్మ( తీజ్ ఉత్సవ వేడుకలు ) ఘనంగా నిర్వహించారు. యువతులు తొమ్మిది రోజులపాటు నియమనిష్టలతో ఉపవాస దీక్షలో ఉండడం ఆనవాయితీ. గోధుమ బుట్టల బతుకమ్మను ఆలయం వద్ద తీసుకువచ్చి అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులుతో పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహిస్తారు. అనంతరం బంజారా బతుకమ్మను నిమజ్జనం చేశారు, ఈ కార్యక్ర మంలో గ్రామ అభివృద్ధి వి డి సి చైర్మన్ అజ్మీరా గణేష్, భూక్య గబ్బర్ సింగ్, కుల పెద్దలు, యువతులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## సీజనల్ వ్యాధుల నివారణకు డ్రై డే

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధులపై ప్రభావవంతమైన చర్యలు చేపట్టారు. కోనరావుపేట, మల్కాపేట, కొలనూరు గ్రామాలలో డ్రై డే, ఫీవర్ సర్వేలు నిర్వహించారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాలకు మంచి స్పందన చూపారు. కాలుష్య నివారణ, నీటి నిల్వలను తొలగించడం వంటి సూచనలతో ప్రజలకు మార్గనిర్దేశనం చేశారు. అవగాహనతోనే ఆరోగ్య భద్రత సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ్ జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది

ప్రభాతవార్త కొనరావుపేట:



హర్ ఘర్ తిరంగ్ జాతీయ భావాన్ని పెంపొందిస్తూ మహనీయులపోరాటాన్ని స్మరిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ అన్నారు గురువారం మండలంలోని ధర్మారం గ్రామంలోభారతీయ జనతా పార్టీ కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా మండల కార్యశాలనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే కార్యక్రమాలను మరియు తిరంగా యాత్ర ర్యాలీ, మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మండల కన్వీనర్ మిర్యాల పురుషోత్తం రావు ,మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్, దడిగే గంగయ్య, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చీకటి మధు, కోశాధికారి వేల్పుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్ మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ , మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి, నాయకులుజింక వెంకటి, బొల్లారం తిరుపతి, జిన్నా అనిల్, దుర్గంతిరుపతి, శ్రీనివాస్, గుండా శ్రీకాంత్, రాజు, తిరుపతి, విజయ్, రవి, తిరుపతి, విజయ్, బాలరాజు, హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

రామగిరి,ప్రభాతవార్త:

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సంబంధిత అధికారులతో గురువారం జి.యం కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆగస్టు 15న నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జి.ఎం కార్యాలయాల ఆవరణ లో ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయజండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము,తదుపరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు



తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంత మయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమం లో ఏరియాఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జియంలు బండి సత్యనారాయణ, యం. రామ్మోహన్,ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్. వెంకటరమణ, జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటిం గ్,విభాగాధిపతులు బానుప్రసాదరావు, డి.జనార్ద నరెడ్డి,రాజేంద్రకుమార్, బి.వి.సత్య నారాయణ, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, కళ్యాణ్ చక్రవర్తి, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మారుతి యాదవ్

రామగిరి,ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 2025 -2026 నూతన కార్యవర్గాన్ని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సమా వేశంలో కల్వచర్లకు చెందిన మేకల మారుతి యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రధాన కార్యదర్శిగా అబ్బు కేశవరెడ్డి, కోశాధికారిగా కొప్పుల శ్రీపాద రావు, చీఫ్ కో ఆర్డినేటర్ గా మొల్గురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కదారి కళాధర్ రెడ్డి, దుబ్బాక సత్య రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా డా.శరణ్య యాదవ్, ఎద్యుకే షనల్ సర్వీస్ ఇంచార్జిగా జి.సత్యనారాయణ, మెంబర్షిప్ ఇంచార్జిగా కాటం సత్యం, మీడియా





ఇంచార్జ్ గా పీవీ రావు, సోషల్ సర్వీస్ ఇంచార్జిగా టీవీ సురేష్ బాబు, క్లబ్ డైరెక్టర్ లుగా మిరియాల రాజిరెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి, పున్నం మధుకర్‌రెడ్డి,ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్, ఇ. లక్ష్మీనారాయణ, జి. శ్రావణ్ కుమార్, గుండా శ్రీనివాస్, ఎలువక ఓదెలు, పరమకుసం శ్రీనివాస్ చారి లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం మారుతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పెద ప్రజలకు సహాయం చేయడంలో ముందు ఉంటుందని, సేవ చేయడం అనేది గొప్ప అవకాశం అని, సేవ కార్యక్రమాలు చేయాలనుకొనే వారు లయన్స్ క్లబ్ లో చేరితే మంచి గుర్తింపుతోపాటు, సమాజంలో గౌరవం ఏర్పడుతుందని తెలిపారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ వీరికి ఆగస్ట్ 11న డిస్ట్రిక్ట్ ఉప గవర్నర్ చే ప్రమాణ స్వీకారం చేపించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2025-2026 లో పెద్దపల్లి జిల్లాలోనే క్లబ్ కి అందరి సమిష్టి కృషితో మంచిపేరు తీసుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మంథని ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ పేగ నరేష్, అధ్యక్షుడు ఇరుకుల నరసయ్య అన్నారు. గురువారం మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం మంథనిలో నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిలుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్ , జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని మండల,సెక్టార్,బూత్ కమిటీ లు నిర్మాణంచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారు. బీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేసున్నారని బిజెపికి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పొందు పరచాలని డిమాండ్ చేశారు . ఓట్ల కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్ నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్ బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్ సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

**-డాక్టర్ ఎ.వాసు**

**-ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**- ఖమ్మంపల్లిలో ఉచిత వైద్య శిబిరం**

ముత్తారం, ప్రభాతవార్త:



ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ఎ.వాసు సూచించారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో మంథనిలోని శ్రీనివాస ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి చక్కని స్పందన లభించింది. గ్రామానికి చెందిన సుమారు 60 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి వైద్యులు డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ రాజ్యలక్ష్మి బిపి, షుగర్, ఇసిజితోపాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు, సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.వాసు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, వారి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అరవింద్, సిస్టర్లు లంక దాసరి రజిత, బడికెల రమాదేవి, మాజీ ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం యాదవ్, గ్రామస్తులు తదితరులున్నారు.





## లోక కళ్యాణం కోసం చండీయాగం

జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రావారెడ్డి కాంప్లెక్స్ లో గురువారం బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తల్లి దండ్రులు మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వసుమతి తో కలిసి మహాచండి హోమం నిర్వహిం చడం జరిగింది .అనంతరం వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, మంథని నియోజకవర్గ ప్రజలందరు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని, దేవాలయల పరిరక్షణ కొరకై ఈ చండి యాగం పాలేపు చంద్ర శేఖర్‌శాస్త్రి చే మూడు రోజులపాటు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## రూ.2.50లక్షల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి సరోజనకు రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. సరోజన అనా రోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చులకు సహాయం అందిం చాలని మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. దీంతో సిఎంఆర్ఎఫ్ ద్వారా ఈ ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సరోజన కుటుంబ సభ్యులకు ఈ ఎల్ఓసిని మంత్రి ఆసుపత్రి సహాయకుడు అందజేశారు. వైద్య ఖర్చులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా సరోజన, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 42శాతం రిజర్వేషన్ పేర బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ బిజెపి

పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

42శాతం రిజర్వేషన్ పేర బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ అన్నారు. పెద్దపల్లిలోని భూంనగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2023 తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో బీసీలకు 42శాతం పేరుతో బీసీ డిక్లరేషన్ తీసుకోవడం, ప్రస్తుతం కాంగ్రెస్ తీరును చూసినట్లయితే ఆ డిక్లరేషన్ బీసీల కోసం కాదని, ముస్లిం కోసమే అన్నట్లుగా ఉన్నదని, బీసీలకు మొత్తంగా 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీలకు 5శాతం రిజర్వేషన్లు పెంచి, ముస్లింలకు అదనంగా మరో 10శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని అన్నారు. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ వ్యవహారం వల్ల పెద్దపల్లి మున్సిపల్‌లో చూస్తే మైనార్టీ కోట అదనంగా పోంగా మిగిలిన మున్సిపల్ వార్డులలో 10శాతం బీసీ కోటా కింద పోటీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా పెద్దపల్లి మున్సిపల్‌లో బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, జిల్లా నాయకులు పోల్సాని సంపత్ రావు, ఉప్పు కిరణ్, శంకర్, సతీష్, రాజు, కూనసరపల్లి మధుకర్, పూదరి హరీష్, షిండే శివ, సాయి, వేణు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు పాలనాధికారి బి ఎస్ లత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరించాలని జిల్లా అదనపు పాలనాధికారి బిఎస్ లత అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల వివరాలను తహసిల్దార్ వరంధన్ ను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతి నిబంధ నలపై అధికారులు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండటంవల్ల తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించ వచ్చన్నారు.అనంతరం గొల్లపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూరియా విక్రయ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు.ఆర్ ఐ జీవన్,అనూష , కార్యాలయ సిబ్బంది ఉన్నారు

## ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంక వరప్రసాద్

ధర్మపురి-ప్రభాతవార్త:



ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా కొంక వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో ప్రెస్ క్లబ్ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా చిలుముల రాజేందర్, ఉపాధ్యక్షులుగా వడ్లూరి రవీందర్ ,రెంటం శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. సోమిశెట్టి మురళి అధ్యక్షతన నిర్వహించిన ఇట్టి ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు స్తంభంకాడి శ్రీనివాస్, కోరుట్ల శ్రీరాములు, స్తంభంకాడి అశోక్, ఆర్తి శ్రీకాంత్ , ఉత్తెం పెద్దన్న , రంగు శ్రీనివాస్, కళ్యాడపు శ్రీనివాస్,, చీర్ల రమేష్, కొంక సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లి పాల వారోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని మండలం కేంద్రంలో నీ అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి ్ర హాజరయ్యారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భవతులు, బాలింతల కు వివరించారు. పిల్లలకు అన్నప్రాసన ,గర్భవతుల కు శ్రీమంతాలు నిర్వహించారు.మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి, అంగన్వాడి టీచర్లు చెన్నాడి హరిప్రియ,కనుకుట్ల ఉమారాణి,భోజనపు అనంతలక్ష్మి ్ర,నక్క విజయ, జనుప జమునారాణి, బొండ్ల పద్మ, ఏ ఎన్ ఎం రజిత ,ఆయాలు పాల్గొన్నారు

## ఓల్డ్ హైస్కూలును తనిఖీ చేసిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ వి దుర్గాప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన జగిత్యాలను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. గురువారం ఉదయం ప్రార్థన సమయంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు ను పరిశీలించారు మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగారు అదేవిధంగా పాఠశాల లో లైబ్రరీ మరియు ల్యాబ్ యొక్క వినియోగంపై ఆరా తీశారు గత మే మాసంలో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పై ఇచ్చిన శిక్షణ పాఠశాలలో ఏ మేరకు అమలు అవుతుందని తనిఖీ చేశారు . అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్స్ టీచింగ్ డైరీలు మరియు బేస్ లైన్ జవాబు పత్రాలను తనిఖీ చేశారు. భవిత కేంద్రము ను తనిఖీ చేశారు అనంతరం ఈ మాసంలో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గా ప్రసాద్ ని పాఠశాల సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మండల విద్యాధికారి చంద్రకళ సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్ రాజేష్ పి ఆర్ టి యు టి పిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతను సాధించుటకై ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం

. జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాక్షర భారత్ జాతీయ కార్యక్రమంలో భాగంగా గౌరవ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో అక్షరాస్యతా శాతాన్ని పెంచడం కోసం, నిరక్షరాస్యత నిర్మూలనకై ప్రతి గ్రామములోని స్వచ్ఛంద వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఆర్పీలచే జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన ప్రతి మండలం నుంచి ఇద్దరేసి రిసోర్స్ పర్సన్ లకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్ లో (20) మండలాల కు సంబంధించిన ఆర్పీలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. స్కూల్ ఎడ్యుకేషన్ , అడల్ట్ ఎడ్యుకేషన్ మెప్మా సంయుక్తంగా ఇట్టి కార్యక్రమంలో ముఖ్య భాగస్వాములుగా ఉన్నారు. నిరక్షరాశులయిన మహిళలను అక్షరాసులుగా మార్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. మన జిల్లాలో పురుషులు 70. 31శాతం మహిళలు 50.6శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. మిగతా వారిని కూడా అక్షరాస్యులు చేయుటకు అందరూ కలిసి కృషి చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర పరిశీలకులు తెలంగాణ మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము గారలు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మీరు నేర్చుకున్న అంశాలను మండల స్థాయిలో కచ్చితంగా శిక్షకులకు అవగాహన కల్పించాలని, నేర్చుకున్న అంశాలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అమలు చేసేలా తర్ఫీదు ఇవ్వాలని ,మన జిల్లాను అక్షరాస్యత జిల్లాగా తయారు చేయాలని, ఈ శిక్షణా లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో వాటిని సాధించేలా మనమందరము కృషి చేయాలని సూచించారు . కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కే మహేష్ ఉల్లాస్ కోఆర్డినేటర్ ప్రతాపరావు, రిసోర్స్ పర్సన్లు డి. ఉమేష్ ,కే .అశోక్ గార్లు మరియు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఘనంగా చేనేత దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల,పట్టణ పద్మశాలి సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనం లో ఘనంగా నిర్వహించారు.పద్మశాలి ల ఆరాధ్య దైవం మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాల వేసి మగ్గం నేశారు.మానవాళికి మన రక్షణకు బట్టలు నేసిన చేనేత రంగం ఆర్థిక సంక్షోభం లో ఉందని చేనేత కార్మికుల ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు సంఘ ఐక్యతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, చెందోలి మాజి సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లి మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మాజి ఉపసర్పంచ్ ఒడ్నాల ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మణ్,కోశాధికారి అంకం లింబాద్రి,ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్,వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మ్తండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీమతి ఎస్ రమాదేవి ఆర్ మాలతి ఎన్ నరేష్ కుమార్, కె కృష్ణారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలో పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో,సన్నాహక సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించాలన్నారు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గెళ్ళు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం , యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**-నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**-చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత



కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామన్నారు.అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకుడు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాలు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ను కలిసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్ర మంత్రి వీరేందర్ కుమార్ ని గురువారం మర్యాద పూర్వకంగా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య లు కలిశారుఈ సందర్భంగా మాట్లాడుతూవికలాంగుల పెన్షన్ 300 రూపాయలు నుండి 3000 వేలకి పెంచి,వికలాంగుల కి పెన్షన్ అర్హత నీ 80శాతం నుండి 40 శాతం కి తగ్గించాలి బాల్యం నుంచే వికలాంగుల కి పెన్షన్ ఇవ్వాలి,వికలాంగులకి ఇచ్చే ఉచిత పరికరాలు 40శాతం బెంచ్ మార్క్ వైఖల్యం కే ఇవ్వాలి డిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ వీరేందర్ కుమార్ గారినీ శాస్త్రి భవన్లోని మంత్రి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ, వికలాంగుల,వయో వృద్ధుల,ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారు మర్యాద పూర్వకంగా కలిసి వికలాంగుల సంక్షేమం కొరకు పలు అంశాలను వారికి విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..18 వయస్సు నుండి 79 వయస్సువరకు ఉన్నా వికలాంగుల కి 300 రూపాయలు పెన్షన్, 80 వయస్సు ఆ పైనా ఉన్న వికలాంగుల కి 500 రూపాయలు పెన్షన్ నీ కేంద్ర ప్రభుత్వం ఐ జి ఎం డి పి ఎస్ క్రింద ఇస్తున్నారు అని 2014 నుండి బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు ఇప్పుడు ఈ 300 రుపాయలు వికలాంగుల ప్రాదమిక అవసరాలకి ఏమాత్రం సరిపోదని ఈ పదేండ్లలో నిత్యావసర వస్తువులు ధరలు 500 ల రేట్లు పెరిగాయి అని ఇప్పుడు కేంద్రం ప్రవేశ పెడుతున్న బడ్జెట్ కూడా దాదాపు 20 లక్షల కోట్లు దాటింది అని,



వికలాంగులహక్కుల చట్టం2016 ప్రకారం వికలాంగుల కి 5!!బడ్జెట్ అనగా 1 లక్ష కోట్ల రూపాయి లు వస్తుందని ఈ మొత్తం కేటాయించి దేశ వ్యాప్తంగా ఉన్న వికలాంగుల పెన్షన్ కనీసం 3000 రూపాయలు కి పెంచాలి అని కోరారు ప్రస్తుతం 80 శాతం వైఖల్యం ఉంటేనే పెన్షన్ ఇస్తున్నారు అని,18 ఏండ్లు నిండితేనే పెన్షన్ ఇస్తున్నారు దఅని ఇది సరియైన విధానం కాదు అని ఇది పార్లమెంట్ యాక్ట్ వికలాంగుల హక్కుల చట్టం 2016 కి విరుద్ధం అని ఈ చట్టం ప్రకారం 40శాతం బెంచ్ మార్క్ వైఖల్యం కి అన్నీ సంక్షేమ పథకాలు కి అర్హులు అని తెలంగాణ రాష్ట్రం లో మేము 40 శాతం కే పెన్షన్ ఇస్తున్నాము అని,వికలాంగులుగా పుట్టగానే వైఖల్య ధ్రువీకరణ పత్రం ఇచ్చి, 4016 పెన్షన్ ఇస్తున్నాము అని త్వరలో నే ఈ పెన్షన్ 6000 కి పెంచుతాం అని కేంద్రం కూడా తెలంగాణ నీ రోల్ మోడల్ గా తీసుకోని మార్పులు చేయాలి అని కోరారు తెలంగాణ లో వికలాంగుల కార్పొరేషన్ ద్వారా అందించే ఉచిత సహాయ ఉపకరణాలు దేశం లో ఎక్కడ లేని విదంగా 40శాతం వైఖల్యం కే ఇస్తున్నాము అని కేంద్రం కూడా 40 శాతం వైఖల్యం కే వికలాంగుల పరికరాలు ఇవ్వాలి అని కోరారు

# కాలుష్య రహిత వాహనాల వినియోగంపై అందరూ దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో లిపెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి మ్మ స్వశక్తి సంఘ సభ్య రాలు ఏడెల్లి రజితలి భర్త: తిరుపతికు 3 లక్షల రూపా యల రుణం మంజూరు చేసి ఎలక్టికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందని అన్నారు. పర్యావరణానికి దొహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని, అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగిం చుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి



లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100శాతం రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**-ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్లబ్యూరో, ఆగస్టు 07, ప్రభాతవార్త:



గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ఎం.పి. ఓ., పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం. లతో రివ్యూ



నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి అరికట్టాలని అన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ప్రత్యేకంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి బాధ్యతతో గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, నీటి నిల్వ ఉండకుండా చర్యలు, అధికంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యల చేపట్టాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ఏరియాలను గుర్తించి అక్కడ డ్రై డే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో వారానికి రెండు సార్లు మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం జరగాలని అన్నారు. ఆశా, ఏ.ఎన్.ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి నీటి నిల్వ వల్ల కలిగే నష్టాలు, దోమల తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు.డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగి కు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించడం పరిసర ప్రాంతాల పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు.డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలా ఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిరక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, దయచేసి అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు.సిరిసిల్ల , వేములవాడ ఆసుపత్రులకు అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆస్తిపన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రజిత, సిరిసిల్ల, వేములవాడ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్దీన్, ఎం.పి.ఓ. లు, పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం. లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సి ఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్‌రెడ్డి ఆగస్టు 5న



విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితంకాగా, కొంత మంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి, దురుద్దేశపూర్వ కంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐకి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు.

# కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి జిల్లా ప్లంబర్ ట్రేడ్ యూనియన్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం అయినా ప్లంబర్ యూనియన్ కార్యాలయాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శితో పాటు పెద్దపల్లి బార్ అస్సోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఆర్. సురేష్ బాబు కలిసి ప్రారంభించారు. భవన నిర్మాణానికి పని చేసే కార్మికులు యాజమానులకు



అగ్రిమెంట్స్ ద్వారా పనిని నాణ్యతతో పని చేయాలని అన్నారు. ఇల్లు కట్టుకునే ఇంటి యాజమానులు కూడా ఎఐటియుసి అనుబంధ సంఘం యొక్క గుర్తింపు కార్డులు ఉన్నవారికే పనులు ఇవ్వాలని, బయటి వ్యక్తులకు పనులు ఇచ్చి ఇబ్బంది పడవద్దని అన్నారు. ఇంటిలో ప్లంబింగ్‌కి సంబంధించి ఏ్కదైనా సమస్య వచ్చినప్పుడు స్థానిక ప్లంబర్‌ని పిలుస్తారు కాబట్టి స్థానికులకే పనులు ఇవ్వాలని కోరారు. యూనియన్ సహాయకార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్ అధ్యక్షతన ప్లంబింగ్ యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి తగరం నరేష్, యూనియన్ కార్యవర్గ సభ్యులు బండారి సదానందన్, మాచర్ల అంజి, బోయిని రమేష్, ఇరుగురాల వంశీ, కాదశి సదయ్య, సిలివేరి శంకర్ తదితరులున్నారు.

## విషాదంలో కూడా నేత్రదానం

**సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చేతాల కోటేశ్వర్లు(53) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ప్రతిభ, కుమారుడు రామ్ విఘ్నేష్ ఉన్నారు. బుధవారం సాయంత్రం జ్వరం, అలసటగా ఉందని ఇంట్లో పడుకున్న కోటేశ్వర్లు రాత్రి 7గంటలు దాటినా నిద్రలేవకపోవడంతో, భార్య కోటేశ్వర్లును నిద్రలేపడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన లేదు. ఎంత పిలిచినా పలుకక పోవడంతో, హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కోటేశ్వర్లు నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్య చెప్పగా, దగ్గరి మిత్రుల సూచనల మేరకు విషాదంలో కూడా స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే. ఎస్. వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదాత పార్థివ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, రామగుండం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ . ముస్తఫా, నారాయణదాసు మారుతి, పెంట రాజేష్ , జే. వీ. రాజు, కోట రవి గౌడ్, ఐ. సత్యం, గాదం నందు, గట్ల రమేష్, తాండ్ర సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేలా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, వాసు, ఎల్లప్ప, సారయ్య, రాజేందర్, కజాంపురం రాజేందర్, పి. మల్లికార్జున్ అభినందించారు.


## అవగాహన కార్యక్రమనిర్వహణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ టి పి సి కృష్ణా నగర్ లో ఇంటింటా తిరుగుతూ తడి చెత్త పొడి పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు . ఫైవ్ ఇంక్లైన్ వద్ద నాలా లో పూడిక తొలగించారు . కొత్త భవనాలకు ఆస్తి పన్ను మధింపు చేశారు . ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , నాగ భూషణం, మెప్మా , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**చేనేత కార్మికులకు ఘన సన్మానం**

**ఓదెల ,ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓదెలలోని చేనేత కార్మికులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగ పరిరక్షణ కోసం జాతీయ చేనేత దినోత్సవం స్ఫూర్తితో నేతన్నలకు మరింత ప్రోత్సాహం అందించాలని వారన్నారు .ఈ కార్యక్రమంలో మెరుగు సారంగం ,క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం రాజేందర్ ,ప్రసాద్ ,క్యాతం శ్రీనివాస్ ,క్యాతం సదానందం, డాక్టర్ రాజు, ఆడెపు రవీందర్ ,వంగరి రమేష్, ఉరకొండ రామస్వామి, బూర కనకయ్య ,బూర రవి ,బూర రామచందర్ , పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్‌ను సింగరేణిలో పెయిడ్ హాలీడేగా ప్రకటించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రక్షాబంధన్ 9 న పెయిడ్ హాలీడేగా ప్రకటించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సింగరేణి డైరెక్టర్ (పా)కు లేఖ పంపారు. ఈ సంవత్సరం గాంధీ జయంతి, దసరా పండుగ రెండు ఒకే రోజున రావటం, ఉద్యోగులకు ఒక పెయిడ్ హాలీ డే కోల్పోయినట్టయిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రక్షా బంధన్‌ను పెయిడ్ హాలీడేగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా ఇప్పటికే వెస్ట్రర్న్ కోల్ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసిఎల్) సంస్థ ఈ విషయాన్ని గుర్తించి రక్షాబంధన్ రోజున పెయిడ్ హాలీడేగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. సింగరేణి ఉద్యోగుల అభిప్రాయాలను గౌరవిస్తూ, డబ్ల్యూసిఎల్ మాదిరిగానే ఎస్‌సిసిఎల్‌లో కూడా రక్షాబంధన్‌ను పెయిడ్ హాలీడేగా ప్రకటించాలంటూ కోరారు. ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటూ, ప్రతిసారీ కార్మిక హక్కులను కాపాడడంలో ముందుండే సింగరేణి ఈ మేరకు అనుకూల నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.

## సెక్యూరిటీ సిబ్బంది ఆర్థిక సహాయం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 సెక్యూరిటి విభాగంలో ప్రైవేట్ క్యాంపర్ డ్రైవర్‌గా పని చేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరుగురాళ్ళ రాజేందర్ కుటుంబానికి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ గార్డ్స్, డ్రైవర్స్ కలిసి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ గార్డ్స్, డ్రైవర్స్ కలిసి జమా చేసిన మొత్తం రూ.56,400లను జూలపల్లి గ్రామంలోని మృతుని కుటుంబ సభ్యులకు ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ చేతుల మీదుగా అందించారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటి సిబ్బంది, ప్రైవేట్ గార్డ్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలకు చర్యలు ప్రారంభం

**తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సంస్థ సీఅండ్ఎండి ఆదేశానుసారం ఈఎస్ఐ అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని, దీనిపై కాంట్రాక్టర్లు, అధికారులు, కార్మికులు అవగాహన చేసుకుని తక్షణమే సభ్యులుగా నమోదు చేసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడు తెలిపారని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈఎస్ఐ వారు ప్రత్యేకంగా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సింగరేణిలో ఈఎస్ఐలో నమోదు కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్టు తెలిపారు. బుధవారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారని, 1948 ఈఎస్ఐ ఆక్ట్ ప్రకారం 21వేల లోపు వేతనం పొందుతున్న వారు దీనిలో అర్హులని తెలిపారని పేర్కొన్నారు. సింగరేణిలో ఈఎస్ఐ ప్రారంభం సందర్భంగా ముందుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద కొత్తగూడెం కార్పొరేటు, మరియు కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించనున్నట్లు తెలిపారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అమలకు చర్యలు చేపట్టిన సింగరేణి అధికారులకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## సిఇఆర్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ బాడీ సభ్యుల సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 సిఇఆర్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ బాడీ సభ్యుల సమీక్ష గురువారం జరిగింది. సిఈఆర్ క్లబ్ ఫ్యామిలీ డే ఆగస్టు చివరి వారం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, తదితర విషయాల గురించి చర్చించారు. అదేవిధంగా క్లబ్ మెంబర్ షిప్ లేని ఉద్యోగుల నుండి క్లబ్ మెంబర్ షిప్ కోసం ఉద్యోగులలో అవగాహన కల్పించాలని, మెంబర్స్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెంబర్స్ పెరగటం ద్వారా క్లబ్ అభివృద్ధి చెందుతుందని, ఇందుకు క్లబ్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరేల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓ హనుమంతరావు, సిఈఆర్ క్లబ్ సెక్రటరీ రఫీక్, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, స్పోర్ట్ సూపర్వైజర్ రమేష్, జాన్ కెనడీ, సంపత్, ఇజిగిరి రాజు, సుశీల, పులియాల సతీష్ కుమార్, సాన జలపతి, క్లబ్‌మెంబర్స్ పాల్గొన్నారు.

# సింగరేణి లాభాలు చెప్పడానికి ఆలస్యం ఎందుకు

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గత ఆర్థిక సంవత్సరపు సింగరేణి లాభాలు చెప్పడానికి యాజమాన్యం ఆలస్యం ఎందుకు చేస్తోందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో కార్మికులను కలిసేందుకు వెళ్లిన సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు అయినప్పటికీ యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను చెప్పడానికి మీనమేషాలు లెక్కిస్తుండడంతో కార్మికులందరూ సంస్థ పట్ల ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఐఎన్టియుసి నాయకత్వం లాభాల వాటపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్నారని, నేడు సిఐటియుగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో వినతి పత్రాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నామని, అన్ని కార్మిక సంఘాలు ఏదో ఒక రూపంలో నిరసనలు ఆందోళనలు చేస్తుంటే యాజమాన్యం మోనంగా ఉండడం సరికాదన్నారు. కార్మిక సంఘాలు చేసే ఆందోళనలు ధర్నాలు నిరసన వల్ల సంస్థలో పారిశ్రామిక సంబంధాలు దెబ్బ తినే అవకాశం ఉన్నందున యాజమాన్యం వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేసి, 35శాతం వాటాను ప్రభుత్వం చేత చెల్లించేలా ఒప్పించాలన్నారు. యాజమాన్యం లాభాలు ప్రకటించిన తర్వాత ప్రభుత్వం వాటాను ప్రకటించడం ఆనవాయతీగా వస్తుందని, గత రెండు నెలల క్రితమే సంస్థ చైర్మన్ 5000 కోట్ల పైచిలుకు లాభాలు వచ్చాయని చెప్పిన ఆడిట్ పూర్తయినా కూడా ఇప్పటికి లాభాలు ప్రకటించకపోవడం చూస్తుంటే సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికులకు అనుమానం వస్తుందని, దీంతో ప్రభావం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై కూడా పడే అవకాశం ఉన్నందున కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి వాటా చెల్లించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తోట నరహరి రావు, ఆర్జీ 1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమోళి, ఉపాధ్యక్షులు ఎస్కెగౌస్, ఫిట్ సెక్రెటరీ ఈద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలపై నల్లబ్యాడ్జీలతో ఐఎన్టియుసి నిరసన

**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణిలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపై ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓసిపి 1లో గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం గని మేనేజర్కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జ్యులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఆ బోర్డును రద్దు చేసి తిరిగి నిర్వహించాలని అన్నారు. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, కార్మికుడి సంవత్సర జీతంలో మూడు నెలలు ఆదాయపు పన్ను కట్టడానికే సరిపోతున్నదని, అధికారుల లాగా పేర్క్స్ పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, 18 నెలలుగా నిర్వహించని సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని అన్నారు. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని, అదేవిధంగా కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశాసరు. ఈ కార్యక్రమం లో నాయకులు గునిగంటి వెంకటస్వామి, కొలిపాక సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి, జక్కుల చంద్రయ్య, తోకల ప్రవీణ్రెడ్డి, ఉదయకుమార్, మడిపల్లి తిరుమలేష్, పాసర్తి రాజన్న, పార్వతి సతీష్, రాచర్ల వినయ్, చుంచు కొమురయ్య, పులి రాజు, సాతిని నాగరాజు, డి.కృష్ణమూర్తి, నరేష్, గంధం శ్రీనివాస్, ఆరిఫ్, చిట్టవేణి శ్రీనివాస్, ఒద్ది శంకర్, జహీరుద్దీన్, సంపత్, రంగు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిబిఎస్ఇ స్కూల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**సిఐటియుఎస్సిఇయు నాయకులు**

**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 సెక్టార్ 3 సిబిఎస్ఇ స్కూల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ నాయకులు తల్లిదండ్రుల అభ్యర్థుల మేరకు విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా అపాయింట్ చేసుకున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బందికి అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వకుండా ఉండడం వల్ల టీచింగ్ సిబ్బంది గైహాజరవుతున్నారని, పిల్లలు ఎక్కువ మంది ఉన్నందున మూత్రశాలల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని, డైనింగ్ హాల్ కొరకు నిధులు విడుదల చేసిన అట్టి పనులు పెండిరగ్లో ఉన్నాయని, స్కూల్లో ఆరు రూములు అవసరం ఉన్నాయని, ఈ విషయం పట్టించుకోకపోవడం వల్ల ఉపాధ్యాయులకు స్టాఫ్ రూమ్ లేక స్టేజీపై ఉండవలసి వస్తుందని, తరచూ పేరెంట్స్ మీటింగ్లు జరిపించడం తో కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సీబీఎస్ఈ స్కూల్ వచ్చిందని ఆనందించే లోపే చిన్న చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా తలెత్తడం వల్ల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఆందోళన పడుతున్నారని, ఈ విషయంపై యాజమాన్యం త్వరగా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు బానోత్ వినయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, సారంగం, భూమయ్య, తిరుపతి, శ్రావణ్, వినయ్ రాజ్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను నీకు రక్ష... నీవు నాకు రక్ష... మనం దేశానికి రక్ష...

**ఎబివిపి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



నేను నీకు రక్ష... నీవు నాకు రక్ష... మనం దేశానికి రక్ష... అంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని పలు పాఠశాలలో రక్షాబంధన్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ విశిష్టత గురించి చెప్పారు. స్త్రీలపై సోదరి భావంతో ఉండాలని తెలియజేశారు. కుల మత బేధాలు లేకుండా ఉండాలి అందరు సోదర సోదరీ భావజాలముతో ఉండాలని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ చూసినా యుద్ధాలు, స్త్రీలపై అఘాయిత్యాలు చూస్తున్నామని, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనలు కేవలం అందరిలో ఈ సోదరిమని అనే భావన లేకపోవడం వలనే స్త్రీలపై అత్యాచారాలు, మానభంగాలు అవుతున్నాయని అన్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను విదేశీయులు పాటిస్తున్నారు. మనం కూడా మన సంస్కృతి మరువరాదని, ఇలాంటి వాటికి భారతదేశంలో చోటు చేసుకోకుండా ఉండాలంటే మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ మంచి మార్గంలో, సోదర సోదరీ మనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అరవింద్, దినేష్, విగ్నేష్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు .

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దామని.. క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖనిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను కలిసి క్యూబా సంఘీభావ కరపత్రాలు విడుదల చేసి, పంపిణీ చేస్తూ సంఘీభావ నిధి సేకరించారు. ఇప్పటికైనా అమెరికా తన దురాగాతాలను మానుకోవాలని, ఇతర దేశాలపై తన పెత్తనాన్ని విడనాడాలని, తన సామ్రాజ్య వ్యాధ విధానానికి వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య, నాయకులు సిహెచ్.ఉపేందర్, కిరణ్, స్వరూప, కృష్ణవేణి, రాజయ్య, స్వప్న, వినోద, వసంత, ఖాళీ, శాంత, రాజు, రమేష్, రాజేందర్, కోమలత, కుమార్, ఆదిలక్ష్మి తదితరులున్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 1 నుంచి నిరవధిక సమ్మె

**ధర్నా చేపట్టిన మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త;**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సెప్టెంబర్ 1 నుంచి నివరధిక సమ్మెలోకి వెళ్తామని ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవిస్తూ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. సమస్యలపై జూన్ 30వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చి దాదాపు ఇప్పటికి 36 రోజులు గడుస్తున్న ప్రభుత్వం గానీ, అధికారులు గానీ స్పందించడం లేదని అన్నారు. కనీస వేతనం రూ.10వేలు అమలు చేయాలని, నిత్యవసర వస్తువులు గ్యాస్, అన్ని సరుకులు ప్రభుత్వమే అంగన్వాడీకి సరఫరా చేసినట్లు అందించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 వరకు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాతకుల కళావతి, మంతిని రాజేశ్వరీ, లక్ష్మి, గొల్లపల్లి లక్ష్మణ్, ఓదెల రమేష్, గుమ్మడి వరలక్ష్మి, ధరణి సుమలత తదితరులున్నారు.

# చేనేత రంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత్కలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .